అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 125 | బుధవారం 11-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

పవన్ కళ్యాణ్‌ను కలిసిన విజయవాడ

మేయర్ వంగవీటి రాధాకృష్ణ



మంగళగిరి, భీమోదయం: మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను విజయవాడ మేయర్‌గా ఎన్నికైన వంగవీటి రాధాకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని పవన్ కళ్యాణ్ క్యాంపు కార్యాలయంలో రాధాకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన పవన్ కళ్యాణ్‌కు రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదల సొంతింటి కలను సాకారం చేసిన

ఇందిరమ్మ ఇళ్ల పథకం

- రేవంత్ సర్కార్ సంక్షేమ పాలనపై రాహుల్ గాంధీ ప్రశంసలు
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆనందంపై రాహుల్ హర్షం
- షాద్‌నగర్‌లో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు
- పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపిన ఇందిరమ్మ ఇళ్లు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. సన్న బియ్యం పంపిణీకి ప్రశంసలు
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రాహుల్ సంతృప్తి



క్యాన్సర్ మందుల ధరల తగ్గింపు ప్రయోజనం

ప్రతి రోగికీ చేరాలి



- నిల్వలో ఉన్న మందులను కూడా తగ్గింపు ధరలకే విక్రయించాలి
- దుకాణాల్లో తగ్గించిన ధరల జాబితా ప్రదర్శించాలి
- కొరత సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మందుల నిల్వలు, కొనుగోళ్లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- అధికారులకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు

అమరావతి,**సత్యదీపిక ఉదయం** క్యాన్సర్ మందుల ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించిన నేపథ్యంలో ఆ ప్రయోజనం రోగులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మందుల లభ్యత, ధరల అమలుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ఆసుపత్రులు, మందుల దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. పాత ధరలతో ముద్రించిన మందుల నిల్వలను సైతం తగ్గించిన ధరలకే విక్రయించాలని పేర్కొన్నారు. అధిక ధరలకు విక్రయించడం, మందుల కొరత సృష్టించడం, అవసరానికి మించి నిల్వలు ఉంచడం వంటి అక్రమాలను అరికట్టాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 1364 క్యాన్సర్ నిరోధక ఔషధాల ధరలను సోమవారం నుంచి కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. 671 బ్రాండ్ల ధరల్లో 50 శాతం కంటే ఎక్కువ తగ్గింది. ఎంఆర్‌పీలో అత్యధికంగా 96.45 శాతం వర కు తగ్గింపు జరిగింది. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన ఈ క్యాన్సర్ మందుల ధరల అమలుకు

మిగతా 2లో

భారీ పరిశ్రమలకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర

-కొత్త పారిశ్రామిక పాలసీలకు గ్రీన్ సిగ్నల్

-సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ భేటీ

- భారీ పెట్టుబడులు, పారిశ్రామిక ప్రాజెక్టులకు ఏపీ కేబినెట్ పచ్చజెండా

- ఏవీజీసీ-ఎక్స్‌ఆర్, రోబోటిక్స్, ఫిజికల్ ఏఐ పాలసీలకు ఆమోదం



అమరావతి, **సత్యదీపిక ఉదయం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడిలోని సచివాలయంలో మంగళవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేబినెట్ పలు ప్రధాన ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేసింది. ఈ సమావేశంలో ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ పాలసీ 2026-31, ఏపీ రోబోటిక్స్ – ఫిజికల్ ఏఐ విధానాలతో పాటు సెమీ కండక్టర్ పాలసీ సవరణలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.విశాఖ జిల్లా భీమునిపట్నంలో రూ.31,387 కోట్లతో ఏఎం ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలో 512 మెగావాట్ల గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. నాయుడుపేటలో రూ.4,000.20 కోట్లతో కార్బన్ కాస్మో బ్యాటరీ మెటీరియల్ తయారీ

- భీమిలిలో రూ.31,387 కోట్లతో భారీ ఏఐ డేటా సెంటర్
- నాయుడుపేటలో రూ.4,000 కోట్లతో బ్యాటరీ మెటీరియల్ ప్లాంట్
- భోగాపురంలో రిలయన్స్ గిగా స్కేల్ ఏఐ డేటా సెంటర్‌కు 25 ఎకరాలు
- తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు భూ కేటాయింపు
- రాంబిల్లిలో రూ.570 కోట్లతో ఈపాక్ యూనిట్.. 2,565 మందికి ఉపాధి
- రవళి స్పిన్నర్స్ విస్తరణకు రూ.236.92 కోట్ల పెట్టుబడి
- నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కులో హెటిరోకు 173.82 ఎకరాలు
- రోడ్డు భద్రతకు డీజీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక డైరెక్టరేట్
- తిరుమల ఆలయంలో రెండు కొత్త పోస్టుల సృష్టికి ఆమోదం
- అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై సాధ్యాసాధ్యాల పరిశీలన
- శాఖమూరులో కేంద్రీయ విద్యాలయానికి భూ కేటాయింపు

మిగతా 2లో



తుఫానులతో దెబ్బతిన్న పంటల నష్టాల నమోదును వేగవంతం చేయాలి

- ఆర్నాబ్, మురసు తుఫానులతో 4,61,194 హెక్టార్లలో వ్యవసాయ పంటలకు నష్టం
- 29,960 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

2లో

- ఎంపీపీలు, జెడ్పీటీసీల పరోక్ష ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల
- 659 మండల పరిషత్‌లు, 28 జిల్లా పరిషత్‌లలో ఎన్నికల సందడి
- ఈ నెల 19న ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికలు
- 20న జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక
- ముందుగా కో-ఆప్టెడ్ సభ్యుల ఎన్నిక.. ఆ తర్వాత అధ్యక్షుల ఎంపిక
- చేతులు పైకెత్తి ఓటు వేసే విధానంలో పరోక్ష ఎన్నికలు

ఎంపీపీలు, జెడ్పీటీసీల పరోక్ష ఎన్నికలకు నోటిఫికేషన్లు జారీ

19న మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికలు

20న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవులకు ఎన్నికలు

ఈ నెల 14లోగా ఎన్నికైన సభ్యులకు సమావేశాల నోటీసులు

ఎన్నికల నిర్వహణకు మార్గదర్శకాలు జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం



అమరావతి, **సత్యదీపిక ఉదయం**

రాష్ట్రంలోని 659 మండల ప్రజా పరిషత్‌ల (ఎంపీపీలు)లో కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నికలకు, 28 జిల్లా ప్రజా పరిషత్‌ల (జెడ్పీపీలు)లో కో-ఆప్టెడ్ సభ్యులు, చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్ల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం నోటిఫికేషన్లు జారీ చేసింది. దీని ప్రకారం ఎంపీపీలలో పరోక్ష ఎన్నికల నిర్వహణకు ఈ నెల 19న జెడ్పీపీలలో పరోక్ష ఎన్నికల నిర్వహణకు, ఈ నెల 20న సంబంధిత ప్రిసైడింగ్ అధికారులు ప్రత్యేక సమావేశాలను నిర్వహించనున్నారు. ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు తమలో ఒకరిని మండల పరిషత్ అధ్యక్షుడిగా, మరొకరిని ఉపాధ్యక్షుడిగాఎన్నుకుంటారు.అదేవిధంగా, ఎన్నికైన జెడ్పీటీసీ సభ్యులు తమలో ఒకరిని

మిగతా 2లో

ఎస్సి యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పన



-ఫిమేల్ నర్సింగ్ విద్యార్థులకు ఉచిత నైపుణ్య శిక్షణ

-శిక్షణ అనంతరం ఇజ్రాయెల్ లో నెలకు రూ.2 లక్షల వేతనంతో ఉపాధి కల్పన

-మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ఏపీ నిరుద్యోగులకు శుభవార్త..

720 గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

గ్రూప్-2లో 471 ఎగ్జిక్యూటివ్.. 249 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు

నేటి నుంచే ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

డిసెంబర్ 11 దరఖాస్తులకు చివరి గడువ



తుఫానులతో దెబ్బతిన్న పంటల నష్టాల నమోదును వేగవంతం చేయాలి

అమరావతి, రాష్ట్రంలో ఇటీవల సంభవించిన ఆర్నాబ్, మురసు తుఫానుల కారణంగా వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో 15 జిల్లాల్లో 10,90,933 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 3,27,843 హెక్టార్లలో (30.05%) పంటనష్టం నమోదైందని, 5,23,136 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు. 9,78,091 టన్నుల ఉత్పత్తి నష్టంతో రూ.2,392.84 కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని అంచనా వేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలో 99.19 శాతం సాగు విస్తీర్ణం దెబ్బతినగా, 94,808 మంది రైతులకు సంబంధించి రూ.348.88 కోట్ల ఆర్థిక నష్టం నమోదైందన్నారు, ఎస్డీఆర్ఎఫ్ కింద రూ.815.57 కోట్లు, ఎన్డీఆర్ఎఫ్ కింద రూ.714.96 కోట్లను అంచనా వేసినట్లు తెలిపారు. మురసు తుఫాను ప్రభావంతో 9 జిల్లాల్లో 5,62,445 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 1,33,351 హెక్టార్లలో (23.71%) పంటలు దెబ్బతిన్నాయని, 1,86,269 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు. 3,38,302 టన్నుల ఉత్పత్తి నష్టంతో రూ.816.53 కోట్ల ఆర్థిక నష్టం నమోదైందని అంచనా వేసినట్లు తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ కింద రూ.321.64 కోట్లు, ఎన్డీఆర్ఎఫ్ కింద రూ.266.67 కోట్లను అంచనా వేసినట్లు తెలిపారు.

ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో 15 జిల్లాల్లోని 215 మండలాలు, 1,310 గ్రామాల్లో 23,211.48 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతినగా, 58,990 మంది రైతులు ప్రభావిత మయ్యారని అధికారులు వివరించారు. ఇప్పటివరకు 58,630 మంది రైతులకు సంబంధించిన 23,035.08 హెక్టార్లలో (99.24%) ఎన్యూమరేషన్ పూర్తయిందని, రాష్ట్రస్థాయి నివేదిక ప్రకారం మరో 176.40 హెక్టార్లలో 360 మంది రైతుల నమోదు పెండింగ్‌లో ఉందని తెలిపారు. మొత్తం 15 జిల్లాల్లో 14 జిల్లాలు నూరు శాతం ఎన్యూమరేషన్ పూర్తిచేయగా, కృష్ణా జిల్లాలో 86.67 శాతం పూర్తయిందన్నారు. మురసు తుఫాను ప్రభావంతో 8 జిల్లాల్లోని 106 మండలాలు, 530 గ్రామాల్లో 6,748.52 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతినగా, 12,586 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు తెలిపారు.



ఇప్పటివరకు 3,392 మంది రైతులకు సంబంధించిన 2,211.73 హెక్టార్లలో (32.77%) మాత్రమే ఎన్యూమరేషన్ పూర్తయిందని, ఇంకా 4,536.79 హెక్టార్లలో 9,194 మంది రైతుల నమోదు పెండింగ్‌లో ఉందని వివరించారు. రెండు తుఫానుల వల్ల జరిగిన నష్టాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, ఇంకా నమోదు చేయాల్సిన పంటల విస్తీర్ణం, రైతుల సంఖ్యను జిల్లాలవారీగా గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

ఎన్యూమరేషన్‌ను త్వరితగతిన పూర్తిచేసి, అర్హులైన ఒక్క రైతు కూడా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

భారీ పరిశ్రమలకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర

ప్లాంట్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. అలాగే భోగాపురంలో రిలయన్స్ గిగా స్కేల్ ఏఐ డేటా సెంటర్‌కు 25 ఎకరాలు, తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు స్థలం కేటాయింపునకు ఆమోదం లభించింది.అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.570.20 కోట్లతో ఈపాక్ యూనిట్ కు ఆమోదముద్ర వేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2,565 మందికి ఉపాధి లభించనుంది. పశ్చిమ గోదావరిలో రూ.236.92 కోట్లతో రవళి స్పిన్నర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1,569 మందికి ఉపాధి లభించనుంది. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కులో హెటిరో సంస్థలకు 173.82 ఎకరాలు కేటాయించారు.

మరోవైపు, రాష్ట్రంలో రోడ్డు భద్రత కోసం డీజీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు, తిరుమల శ్రీవారి ఆలయంలో 'ప్రధాన సన్నిధి యాదవ', 'సన్నిధి యాదవ' పోస్టుల సృష్టికి కేబినెట్ నిర్ణయించింది. థర్మల్ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా ఎస్ఎంఆర్ టెక్నాలజీతో అణు విద్యుత్ ప్లాంట్ల సాధ్యాసాధ్యాల పరిశీలనకు, రాజధాని పరిధిలోని శాఖమూరులో కేంద్రీయ విద్యాలయానికి భూ కేటాయింపునకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.



హైటెన్షన్ వైర్లలో చిక్కుకున్న పారాగ్లైడర్ పైలట్.. త్రుటిలో తప్పిన ముప్పు

హైటెన్షన్ వైర్లలో చిక్కుకున్న ఓ రష్యన్ పారాగ్లైడర్ పైలట్ త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. హిమాచల్ ప్రదేశ్‌లో తాజాగా ఈ ఘటన జరిగింది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మండీ జిల్లా బిర్ బిల్లింగ్ పారాగ్లైడింగ్ ప్రదేశం నుంచి పారాషూట్‌తో బయలుదేరిన అలెక్సీ కొంత దూరం వెళ్లాక ఈ ప్రమాదం జరిగింది. అలెక్సీ పారాషూట్ హైటెన్షన్ వైర్లకు చిక్కుకుపోవడంతో ఆయన దాదాపు 150 అడుగుల ఎత్తు నుంచి వేలాడారు.ఆయన వైర్‌లకు చిక్కుకుని కనిపించడంతో తోటి పారాగ్లైడర్ పైలట్లు వెంటనే బిర్ బిల్లింగ్ అసోసియేషన్‌కు సమాచారం అందించారు. ఆ తరువాత అధికారులు కరెంట్ సరఫరాను నిలిపివేశారు. అనంతరం,

రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది సహా పలు బృందాలు రంగంలోకి దిగాయి.
దాదాపు 2.5 గంటల పాటు శ్రమించి అలెక్సీని సిబ్బంది రక్షించారు. 143 అడుగుల క్రేన్ సాయంతో సురక్షితంగా కిందకు చేర్చారు. ఈ క్రమంలో ముందుజాగ్రత్త చర్యగా కింద నేలపై భారీ టార్పాలిన్లు వంటి వాటిని ఏర్పాటు చేశారు. ఒకానొక దశలో ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్‌తో అలెక్సీని రక్షించాలని అనుకున్నారు. అదృష్టవశాత్తూ ఆయన సులువుగా కిందకు దిగడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. సహాయక చర్యల్లో రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందంతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి కల్పన

అమరావతి, ఎస్సీ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఇజ్రాయిల్ నర్సింగ్ ట్రైనింగ్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా మంత్రి డా.స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం ఏజెఏవై కార్యక్రమంలో భాగంగా ఏపీ ఎస్సీ కార్పొరేషన్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో ఏఎన్ఎం/జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన ఎస్సి మహిళలకు 3 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. విశాఖ, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు కేంద్రాలుగా తొలి విడతగా 1100 మందికి శిక్షణ ఇస్తున్నామని, శిక్షణ అనంతరం ఇజ్రాయెల్ లో నెలకు రూ.2 లక్షల వేతనంతో ఉపాధి కల్పించనున్నట్టు మంత్రి తెలిపారు. ఇప్పటికే జర్మన్ లాంగ్వేజ్లో 300 మందికి శిక్షణ ఇచ్చామని, వారికి జర్మనీలో ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎస్సి, ఎస్టీ నిరుద్యోగ యువతకు గ్రూప్స్ తో పాటు డీఎస్సీ, ఆర్ఆర్ బీ, బ్యాంకింగ్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. డిఎస్సి ఉచిత శిక్షణతో 400 మంది ఉద్యోగాలు సాధించారని మంత్రి అన్నారు. ఎస్సి యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమని, పేద ప్రజల తలసరి ఆదాయం పెరిగి రాష్ట్రంలో పేదరికం ఉండకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని అందుకనుగుణంగా సాంఘిక సంక్షేమ శాఖ పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఎస్సి విద్యార్థులు, నిరుద్యోగ యువతను ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సహిస్తూ అండగా ఉంటోందన్నారు. అర్హులైన వారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల్ని అందిపుచ్చుకుని జీవితంలో స్థిరపడాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ పి. విజయ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. ఎం. నాయక్, గురుకుల పాఠశాలల కార్యదర్శి తేజ్ భరత్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులు, ఎస్సి కార్పొరేషన్ జీఎం చెన్నయ్య, అన్ని జిల్లాల ఎస్సీ కార్పొరేషన్ ఈడీలు, నర్సింగ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్ మందుల ధరల తగ్గింపు ప్రయోజనం ప్రతి రోగికీ చేరాలి

తగ్గట్లు రాష్ట్రంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం కార్యదర్శి జి.వీరపాండియన్, ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రులు, మందుల దుకాణాల్లో ఇప్పటికే ఉన్న క్యాన్సర్ మందులను కూడా తగ్గించిన ధరలకే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మందుల కొరత సృష్టించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

అవసరాలకు తగ్గట్టే మందుల కొనుగోలు:
క్యాన్సర్ చికిత్స అందించే ఆసుపత్రులు రోగులకు సూచించిన మందులను తగినంతగా అందుబాటులో ఉంచాలని మంత్రి చెప్పారు. ప్రతి ఔషధానికి తగ్గించిన ధరతో కనీసం ఒక కంపెనీ మందు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు తమ అవసరాలకు అనుగుణంగానే మందులను కొనుగోలు చేయాలని సూచించారు. అవసరానికి మించి భారీగా మందులు కొనుగోలు చేసి నిల్వ చేయడం వల్ల ఇతర ఆసుపత్రులు, రోగులకు మందులు అందకుండా పోతాయని పేర్కొన్నారు. మరోవైపు, ఔషధ నియంత్రణ శాఖ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు జిల్లాలకు జారీ చేసిన విధివిధానాల్లో తగ్గించిన క్యాన్సర్ మందుల విక్రయాల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.
ఆసుపత్రుల మందుల విక్రయ కేంద్రాల్లో, వెబ్‌సైట్లలో తయారీ కంపెనీలు పంపిన సవరించిన ధరల జాబితా (ఫారం--వి)ను ప్రదర్శించాలి. పాత ధర ముద్రించిన మందుల ప్యాకెట్లను తిరిగి పంపాల్సిన అవసరం లేదు. వాటిపై కొత్త ధర ముద్రించాల్సిన అవసరమూ లేదు. అయితే సవరించిన ధర లేదా ప్యాకెట్‌పై ముద్రించిన ధర ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ ధరకు మాత్రమే విక్రయించాలి. ప్రతి మందుకు సంబంధించిన బ్రాండ్ పేరు, బ్యాచ్ సంఖ్య, గరిష్ఠ చిల్లర ధర, వసూలు చేసిన మొత్తం వివరాలతో కూడిన బిల్లును రోగులకు ఇవ్వాలి. ఆసుపత్రుల మందుల విక్రయ కేంద్రాలు, క్యాన్సర్ చికిత్స విభాగాలు, డే కేర్ క్లినిక్‌లలో రోగుల హక్కులు, ఫిర్యాదుల విధానాన్ని తెలుగులో, ఆంగ్లంలో ప్రదర్శించాలి.
ఆసుపత్రుల తనిఖీలు:ప్రతి ఔషధ తనిఖీ అధికారి తన పరిధిలోని అన్ని క్యాన్సర్ ఆసుపత్రులు, చికిత్స కేంద్రాలను ఏడు రోజుల్లో తనిఖీ చేయాలి. ఆసుపత్రుల్లో సాధారణంగా వినియోగించే క్యాన్సర్ మందులు తగ్గించిన ధరలకు అందుబాటులో ఉన్నాయా, ప్రతి ఔషధానికి కనీసం ఒక కంపెనీ మందు నిల్వ ఉందా, ధరల జాబితా ప్రదర్శిస్తున్నారా అనే అంశాలను
పరిశీలించాలి.

నవంబరు 9 నుంచి తగ్గించిన ధరలకు మందులు విక్రయిస్తున్నారా లేదా తెలుసుకునేందుకు ప్రతి ఔషధానికి సంబంధించి ఇటీవల జారీ చేసిన బిల్లులను పరిశీలించాలి. పాత ధరలతో ముద్రించిన ప్యాకెట్లలో ఉన్న మందులను సైతం తగ్గించిన ధరలకే విక్రయిస్తున్నారా అనేది నిర్ధారించాలి.
తయారీ కంపెనీల సరఫరా ఏజెంట్లు, సూపర్ స్టాకిస్టుల వద్ద ఔషధాల సవరించిన ధరల జాబితా (ఫారం--5) అందిందా లేదా ఔషధ తనిఖీ అధికారులు పరిశీలించాలి. నవంబరు 9 నుంచి జారీ చేసిన బిల్లుల్లో తగ్గించిన ధరలు నమోదు చేశారా, ఆ తేదీ నాటి నిల్వలు, ప్రస్తుత నిల్వలు ఎంత ఉన్నాయనే వివరాలను తనిఖీ చేయాలి.

ఎంపీపీలు, జెడ్పీటీసీల పరోక్ష ఎన్నికలకు నోటిఫికేషన్లు జారీ



జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా, మరొకరిని వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నుకుంటారు. ప్రతి ఎంపీపీలో ఒక కో-ఆప్టెడ్ సభ్యుడిని, ప్రతి జెడ్పీపీలో ఇద్దరు కో-ఆప్టెడ్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు, జెడ్పీపీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల కంటే ముందుగా కో-ఆప్టెడ్ సభ్యుల ఎన్నికను నిర్వహించాలి. ఈ సభ్యులు మతపరమైన మైనారిటీ లేదా భాషాపరమైన మైనారిటీ వర్గాలకు చెందినవారై ఉండాలి.1995 మార్చి 11న జారీ చేసిన జీ.ఓ.ఎం.ఎస్. నెం.131, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సహాయ శాఖ (ఎన్నికలు-xఎ) ప్రకారం మతపరమైన మైనారిటీలలో ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జొరాస్ట్రియన్లు (పార్సీలు) ఉంటారు. తెలుగు మాతృభాష కాని ఇతర భాషలను మాతృభాషగా కలిగిన వారిని భాషాపరమైన మైనారిటీలుగా పరిగణిస్తారు. ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు, జెడ్పీపీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవులకు జరిగే ఎన్నికలను చేతులు పైకెత్తి ఓటు వేసే విధానంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సంబంధిత గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ సభ్యులకు జారీ చేసే పార్టీ విప్‌ను తప్పనిసరిగా పాటించాలి. అయితే కో-ఆప్టెడ్ సభ్యుల ఎన్నికలకు సంబంధించి పార్టీ విప్ జారీ చేసే నిబంధన లేదు.సంబంధిత మండల, జిల్లా పరిషత్‌లకు ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉన్న పార్లమెంట్ సభ్యులు (ఎంపీలు), శాసన మండలి సభ్యులు (ఎమ్మెల్సీలు), శాసనసభ సభ్యులు (ఎమ్మెల్యేలు) కూడా ఈ ప్రత్యేక సమావేశాలకు హాజరయ్యేందుకు ఆహ్వానించబడతారు. అయితే ఈ ఎన్నికల్లో వారికి ఓటు వేసే హక్కు ఉండదు.
నిర్ణీత షెడ్యూల్ ప్రకారం, ఎంపీపీలకు ఈ నెల 19న, జెడ్పీపీలకు ఈ నెల 20న నిర్వహించనున్న పరోక్ష ఎన్నికలకు సంబంధించి ఎన్నికైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు ప్రత్యేక సమావేశాల నోటీసులను ఈ నెల 14లోగా అందజేయనున్నారు.పరోక్ష ఎన్నికల ప్రక్రియ సజావుగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం వివరణాత్మక విధివిధానాలు, మార్గదర్శకాలను కూడా జారీ చేసింది.

పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకం

హైదరాబాద్, నవంబర్ 10: ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల జీవితాల్లో వెలుగులు నింపారంటూ రేవంత్ సర్కార్‌పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రశంసల జల్లు కురిపించారు. దీపావళి సందర్భంగా షాద్ నగర్‌లో ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇంట్లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పండుగ వేడుకలు చేసుకున్నారు. అందుకు సంబంధించిన వీడియోను ఎంపీ రాహుల్‌గాంధీకి టీ పీసీసీ చీఫ్ చూపించారు.అనంతరం తెలంగాణలో రేవంత్ సర్కార్ చేపట్టిన పథకాలపై ఎంపీ రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆనందం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. అలాగే సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తదితర పథకాలను ఎంపీ రాహుల్ గాంధీ మెచ్చుకున్నారు.

ఏపీ నిరుద్యోగులకు శుభవార్త..



అమరావతి, నవంబర్10: నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. గ్రూప్-2 పూర్తి స్థాయి నోటిఫికేషన్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 720 పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం ఖాళీల్లో 471 ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 249 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ గ్రూప్-2 ఉద్యోగాలు నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులు సమర్పించడానికి ఆఖరి తేదీ డిసెంబర్ 11వ తేదీ.
2027 ఫిబ్రవరి 21వ తేదీన గ్రూప్ స్క్రీనింగ్ టెస్టు నిర్వహించనున్నారు. ఇది ఆఫ్ లైన్‌లో నిర్వహిస్తారు. ఆన్‌లైన్‌లో జరిగే మెయిన్స్ పరీక్ష తేదీలను తర్వాత ఏపీపీఎస్సీ వెల్లడించనుంది.
ఎగ్జిక్యూటివ్ విభాగంలో..

డిప్యూటీ తహసీల్దార్: 203

డిప్యూటీ ఎంపీడీవో: 176
గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ ఆఫీసర్: 40
ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై: 29
నాన్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో..
అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ : 80

సీనియర్ అకౌంటెంట్: 91

సర్పంచ్ ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలి!

వజ్రపుకొత్తూరు మండల నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దిశానిర్దేశం

పలాస, నవంబర్ 10 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్):రాబోయే సర్పంచ్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే గ్రామస్థాయిలో సమాయత్తం కావాలని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. రాజకీయంగా ఎన్ని సవాళ్లు ఎదురైనా నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు.పలాసలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రగతి భవన్‌లో వజ్రపుకొత్తూరు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు, పార్టీ పనితీరు, క్షేత్రస్థాయిలో ఎదురైన పరిస్థితులపై సమీక్షించారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజకీయ పరిణామాలపై పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ విధానాలపై ప్రజాక్షేత్రంలో గళమెత్తుతూ ప్రజల పక్షాన నిలబడాలని, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, ప్రతి నాయకుడు, కార్యకర్త గ్రామస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామంలో పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ బలోపేతం చేయాలని సూచించారు. భవిష్యత్తులో పార్టీ చేపట్టే కార్యక్రమాలు, పోరాటాల్లో అందరూ సమిష్టిగా భాగస్వాములు కావాలని కోరారుఈ సమావేశంలో వజ్రపుకొత్తూరు మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ జెడ్పీ



చైర్మన్ పాలిన శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు తిర్రి రాజారావు, ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, తమ్మినేని శాంతారావు, కర్న శ్రీను, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ త్రి జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై సింపోసియం



జంగారెడ్డిగూడెం నవంబర్ 10 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఆర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై సింపోజియం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎ.రామకృష్ణ విద్యార్థులకు పొదుపు చేయటం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి పొదుపు ప్రణాళిక ప్రకారం ఏ విధంగా చేయ్యాలో, వాణిజ్య బ్యాంకులకు రిజర్వ్ బ్యాంకు అందించే సహాయ సహకారాలను గురించి, రెపో రేట్ ను వివరించారు. వీటితో పాటు సైబర్ నేరాలు గురించి సైబర్ నేరాలు జరిగినప్పుడు ఎవరిని సంప్రదించాలో,మోసపూరితమైన వెబ్సైట్లను ఏ విధంగా గుర్తించాలో వివరించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ పి. అరుణ మాట్లాడుతూ కరెన్సీ నోట్ లను గురించి నకిలీ కరెన్సీని ఏ విధంగా గుర్తించవచ్చు, సైబర్ నేరాలను ఏ విధంగా అరికట్టవచ్చో వివరించారు. కళాశాల ఐక్యూఎస్ కోఆర్డినేటర్ మర్రి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మానవ జీవన విధానంలో ఆర్థిక క్రమశిక్షణ అనేది తప్పనిసరి అని ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండటం వల్ల మన జీవన విధానం సాఫీగా సాగిపోతుంది అన్నారు విద్యార్థులు స్వయం ఉపాధి కల్పన చేయటం ద్వారా యువత ఆర్థిక అభివృద్ధిలో అంతర్భాగం అవుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అర్థశాస్త్ర విభాగం అధ్యాపకులు బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్థిక విషయాల అవగాహన వల్లే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుంది అని యువత ఈ దేశానికి నిజమైన సంపద లాంటివారని వారు ఆర్థిక క్రమశిక్షణ అవలంబించడం వల్ల భారతదేశం ఒక అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీరియల్ అధ్యాపకులు డా.సిహెచ్. బదరీ నారాయణ మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి ఆర్థిక అభివృద్ధి సాధించడానికి కేంద్ర ప్రభుత్వం వారు ఏనాడో చిన్న మొత్తాల పొదుపు సంఘాలను ఏర్పాటు చేశారని తద్వారా వారి జీవితంలో ఆర్థికపరమైన మార్పులు విప్లవత్మకంగా వచ్చాయి అన్నారు.కళాశాల వాణిజ్య విభాగ అధ్యాపకురాలు సిహెచ్ రమాదేవి మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తికి ఆర్థిక మూలాలను సంరక్షించుకోవాలనే భావన తప్పనిసరిగా ఉండాలని నేడు ఒక రూపాయిని మనం పొదుపు చేస్తే అదే రూపాయి మనలను సంరక్షిస్తుంది అని మన ఆదాయాన్ని బట్టి మన జీవన విధానానికి ప్రణాళిక వేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముందుగా అతిథులుగా విచ్చేసిన రిజర్వ్ బ్యాంక్ మేనేజర్ ఎ.రామకృష్ణ అసిస్టెంట్ మేనేజర్ పి.అరుణ కి కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అర్థశాస్త్ర విభాగాన్ని అభినందించారు. తదనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆర్థిక క్రమశిక్షణ అనే అంశం గురించి సమగ్రంగా తెలుసుకోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోగలుగుతారు అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ అనేది ప్రతి వ్యక్తికి పాటించవలసిన క్రమశిక్షణ అని ఆర్థిక విషయాలలో మనం తీసుకునే నిర్ణయాలే మన జీవితాన్ని సుఖ ప్రదశీ చేస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్జీఓ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సిబ్బంది, అధ్యాపకులు వి.హనుమంతరావు, బి. అశోక్, డా. జి. శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు, కే వి వి శిరీష, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల అర్థశాస్త్ర వాణిజ్య శాస్త్ర శాఖ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిటిసి కీ శుభాకాంక్షలు తెలిపిన కో.ఆర్డినేటర్





అయినవిల్లి సత్య దీపిక ఉదయం విలేకరి నవంబర్ 10: ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో అయినవిల్లి మండలం నేదునూరు గ్రామంలో వైఎస్సార్సీపీ తరు పు న ఎంపీటీసీ 2 అభ్యర్థి గా పోటీ చేసి 700 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించిన శ్రీమతి బూసి విజయనిర్మల,చంద్రశేఖర్ ను పీ.గన్నవరం నియోజకవర్గం కో.ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు వారి స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాల, పూలదండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపిటిసి 1 లో వైఎస్సార్సీపీ అభ్యర్థి గా పోటీ చేసి ఓటమి పాలైన శ్రీమతి సకిలే భాగ్యలక్ష్మి,రవి కుమార్ లను కూడా కలిసి ఓటమి అనేది ఎప్పుడూ శాశ్వతం కాదు అని అధైర్యపడొద్దు పార్టీ మీకు అన్ని విషయాల్లో కూడా అండగా ఉంటుంది అని చెప్పి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెలలో జరగబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఇలానే కష్టపడి మన పార్టీ తరుపు అభ్యర్థిని అఖండ మెజారిటీ తో గెలిపించలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉపాధ్యక్షుడు కుడిపూడి విద్యాసాగర్, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మంద దుర్గారావు,అయినవిల్లి మండల పార్టీ అధ్యక్షుడు మేడిశెట్టి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లు కామన కృష్ణమూర్తి, గుమ్మడి ప్రసాద్, చిలువూరి సాయిరాజు,అబ్బాయిరాజు, జంగా ఏడుకొండలు, గ్రామశాఖ అధ్యక్షుడు బొంతు సత్యనారాయణ, పులిదిండి ప్రభాకర్,తిప్పా చైతన్య కుమార్, పెనుమాల వెంకటరమణ, గుత్తుల శ్రీను,బండి శ్రీరాములు,గిడ్డ వీరబాబు మరియు తదితరులు పాల్గొన్నారు..

బుట్టాయిగూడెం మండలంలో వైఎస్సార్సీపీలోకి భారీ చేరికలు

కండ్రికగూడెం గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీకి చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



బుట్టాయిగూడెం నవంబర్ 10 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కండ్రికగూడెం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరింది. తెలుగుదేశం పార్టీకి చెందిన సుమారు 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి.

ఈ సందర్భంగా పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పార్టీలో చేరిన కుటుంబాలను సాదరంగా ఆహ్వానించి, పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న వైఎస్సార్సీపీ విధానాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో కుటుంబాలు పార్టీలో చేరడం శుభపరిణామమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, గుర్తింపు ఉంటాయని, అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెల్లం బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రత్నాజీ సయ్యద్ భాజీ తో పాటు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపేట డిగ్రీ కాలేజీలో ఘనంగా అంతర్జాతీయ అకౌంట్స్ డే.



కొత్తపేట, నవంబర్ 10.(సత్యదీపిక ఉదయం ప్రతినిధి)
అంతర్జాతీయ అకౌంట్స్ డే ను మంగళవారం కొత్తపేట వి కె వి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి. రమాదేవి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కామర్స్ విభాగాధితి డా. కె . సత్య నారాయణ అంతర్జా తీయ అకౌంట్స్ డే యొక్క ప్రాధాన్యత ను వివరించారు . ఈ రంగంలో ఉండే ఉపాధి అవకాశాలను,ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు వివరించారు. నిత్య జీవితంలో అకౌంట్స్ ఏ విధముగా ఉపయోగపడుతుంది వివరించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధితి డాక్టర్ జి. శ్రీనివాసులు , గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి సి హెచ్ పాపారావు ,
జంతు శాస్త్ర విభాగాధిపతి రామ శంకర రావు , చరిత్ర శాస్త్ర విభాగాధిపతి వి. సిద్ధార్థ కుమార్ , వృక్ష శాస్త్ర విభాగాధిపతి ఎం . హేమ లత , వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు సిహెచ్. నాగ శ్రీలక్ష్మి,బి. సత్య , మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు.



జీలుగుమిల్లి నవంబర్ 10;– (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) హిందూ సాంప్రదాయంలో అయ్యప్ప మాల కు ఉండే తీరు వేరే అన్ని మాలలో కెల్లా అయ్యప్ప మాల చాలా పవర్ఫుల్ మరి అలాంటి అయ్యప్ప మాల ధరించిన స్వాములు నియమ నిబంధనలతో పాటు ఆహారపు అలవాట్లు కూడా అన్ని మాలల్లా కాకుండా డిఫరెంట్ గా ఉంటాయి మరి అయ్యప్ప మాల ధరించిన స్వాములు ఎలాంటి ఆహార నియమాలు పాటించాలో స్వాములు తినే ఆహారాన్ని బిక్ష అంటారని గురుస్వాములు అయ్యప్ప స్వాములకు తెలియజేశారు. మంగళవారం జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో టీ నర్సాపురం మండలం టీ నర్సాపురం శివాలయము నందు అయ్యప్ప మాల ధరించిన స్వాములకు ప్రతి సంవత్సరం ఇలాగే ఈ సంవత్సరం కూడా స్వాములకు ఒకరోజు బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. దేవుడు ఒక్కడే అన్న నానుడితో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు భక్తులకు భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా భోజనాన్ని వడ్డించారు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు అయ్యప్ప దీక్షా స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ కష్టాలు.. పట్టించుకునేదెవరు?



కాకినాడ నవంబర్ 10: (సత్య దీపిక ఉదయం బ్యూరో)
కాకినాడ రామారావుపేటలో సాయంత్రం వేళ ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కాలేజీలు ముగిసే సమయంలో విద్యార్థులు, కాలేజీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లతో రోడ్డు మొత్తం రద్దీగా మారుతోంది.ప్రతిరోజూ ఇదే పరిస్థితి ఎదురవుతున్నా ట్రాఫిక్ నియంత్రణ మాత్రం అంతంతమాత్రంగానే ఉంటోందని వాహనదారులు వాపోతున్నారు. ఇంత రద్దీ ఉన్న ప్రాంతంలో ఒక్క ట్రాఫిక్ పోలీసు మాత్రమే కనిపిస్తున్నారని, అది కూడా అప్పుడప్పుడు మాత్రమే విధుల్లో ఉంటున్నారని స్థానికులు చెబుతున్నారు.దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న దూరం వెళ్లడానికి కూడా ఎక్కువ సమయం పడుతోంది.ట్రాఫిక్ సమస్య కనిపిస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? సాయంత్రం వేళ అదనపు ట్రాఫిక్ పోలీసులను నియమించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ అధికారులు స్పందించి రామారావుపేట ప్రజలకు ఈ ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించాలి.

ట్రాఫిక్ కష్టాలు.. పట్టించుకునేదెవరు?



కాకినాడ నవంబర్ 10: (సత్య దీపిక ఉదయం బ్యూరో)కాకినాడ రామారావుపేటలో సాయంత్రం వేళ ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కాలేజీలు ముగిసే సమయంలో విద్యార్థులు, కాలేజీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లతో రోడ్డు మొత్తం రద్దీగా మారుతోంది.ప్రతిరోజూ ఇదే పరిస్థితి ఎదురవుతున్నా ట్రాఫిక్ నియంత్రణ మాత్రం అంతంతమాత్రంగానే ఉంటోందని వాహనదారులు వాపోతున్నారు. ఇంత రద్దీ ఉన్న ప్రాంతంలో ఒక్క ట్రాఫిక్ పోలీసు మాత్రమే కనిపిస్తున్నారని, అది కూడా అప్పుడప్పుడు మాత్రమే విధుల్లో ఉంటున్నారని స్థానికులు చెబుతున్నారు.దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చిన్న దూరం వెళ్లడానికి కూడా ఎక్కువ సమయం పడుతోంది.ట్రాఫిక్ సమస్య కనిపిస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు? సాయంత్రం వేళ అదనపు ట్రాఫిక్ పోలీసులను నియమించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ అధికారులు స్పందించి రామారావుపేట ప్రజలకు ఈ ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించాలి.

గోకవరం ఎంపీపీగా జనపురెడ్డి హిమశైలు సుబ్బారావు (బాబు).

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో త్వరలో ఎంపీపీగా బాధ్యతల స్వీకరణ



గోకవరం, నవంబర్ 10, (సత్య దీపిక ఉదయం విలేకరి):గోకవరం మండల పరిషత్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. మండలంలోని మొత్తం 20 ఎంపీటీసీ స్థానాలకు గాను 18 స్థానాలను కైవసం చేసుకుంది. జి కొత్తపల్లి ఎంపీటీసీ-1 స్థానం నుంచి పోటీ చేసిన జనపురెడ్డి హిమశైలు 526 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. దీంతో ఆమె గోకవరం ఎంపీపీగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రాజకీయంగా విశేష అనుభవశీ

జనపురెడ్డి హిమశైలు, ఆమె భర్త జనపురెడ్డి హిమశైలు సుబ్బారావు (బాబు) ఇద్దరూ గతంలో జగ్గంపేట మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్లుగా పనిచేశారు. భార్యాభర్తలిద్దరూ ఈ పదవులు నిర్వహించడం విశేషం. అంతేకాకుండా జనపురెడ్డి బాబు 2002లో గోకవరం ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించి మన్ననలు పొందారు. గతంలో మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం, స్థానిక రాజకీయాలపై ఉన్న అవగాహన ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి.

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారథ్యంలో గోకవరం మండలంలో కూటమి అభ్యర్థులు ఆధిక్యత చాటారు. మొత్తం 20 ఎంపీటీసీ స్థానాలకు గాను 18 స్థానాల్లో విజయం సాధించడం కూటమి బలాన్ని చాటింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో జనపురెడ్డి హిమశైలు త్వరలో ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

అమర వీరుడు పందిళ్ళపల్లి శ్రీనివాస్ కు ఘన నివాళి గోకవరంలో వర్ధంతి సభ, ర్యాలీ:



గోకవరం, నవంబర్ 10, (సత్య దీపిక ఉదయం విలేకరి): కీర్తి చక్ర గ్రహీత, అమర వీరుడు, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి పందిళ్ళపల్లి శ్రీనివాస్ 35వ వర్ధంతిని మంగళవారం గోకవరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఇందుకూరు రేంజ్ కార్యాలయంలో అటవీశాఖ ఫారెస్ట్ రేంజ్ అధికారి కె. కొండలరావు ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా పందిళ్ళపల్లి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అటవీశాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమర వీరుడు శ్రీనివాస్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ అటవీశాఖ కార్యాలయం నుండి పాత బస్టాండ్, పోలీస్ స్టేషన్, ఆంజనేయస్వామి గుడి సెంటర్ మీదుగా తానా వరకు ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి కె కొండలరావు మాట్లాడుతూ పందిళ్ళపల్లి శ్రీనివాస్ అడవి కోసం పుట్టి, అడవి కోసమే ప్రాణాలర్పించారు. వీరప్పన్ లాంటి క్రూరుడిని కూడా లొంగదీసుకోవాలని నిరాయుధుడిగా వెళ్ళిన ధీరుడు. ఆయన త్యాగం ఎప్పటికీ మరువలేనిది. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ ఇందుకూరు సెక్షన్ ఆఫీసర్ రామకోటి మరియు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు కంబాల చేయూత.

రూ.10 వేల ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం పంపిణీ

గోకవరం, నవంబర్ 10, (సత్యదీపిక ఉదయం విలేకరి): అగ్నిప్రమాదం బాధితులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం గ్రామంలోని సంజీవయ్య నగర్‌కు చెందిన దళిత కుటుంబ సభ్యులు గొర్త బాపనమ్మ, గొర్త మణి, గొర్త ప్రమీల నివాసం ఉంటున్న తాటాకిల్లు మంగళవారం జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని నిత్యావసర వస్తువులు, దుస్తులు, గృహోపకరణాలు, సహా సమస్త సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో బాధిత కుటుంబాలు కట్టు బట్టలతో రోడ్డున పడ్డారు. ఈ దుర్ఘటన గురించి బీజేపీ దళిత నాయకులు వరసాల ప్రసాద్ ద్వారా తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు వెంటనే బాధిత కుటుంబాల వద్దకు చేరుకుని వారిని పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని స్వయంగా పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, అధైర్యపడవద్దని, కష్టకాలంలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా రూ.10 వేల నగదు ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ. అగ్ని ప్రమాదం కారణంగా నిరుపేద కుటుంబాలు సర్వస్వం కోల్పోయి తీవ్ర ఇబ్బందుల్లో పడటం బాధాకరమని అన్నారు. కష్టకాలంలో బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, వారి కన్నీళ్లు తుడవడం, వారికి మనోధైర్యం కల్పించడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని తెలిపారు. బాధిత కుటుంబాలు



తిరిగి సాధారణ జీవనం సాగించేలా అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ, కులమతాలకు అతీతంగా ఆపదలో ఉన్న పేదలకు సహాయం అందించడమే తన లక్ష్యమని, కంబాల స్పష్టం చేశారు. అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణమే స్పందించి ఆర్థిక, నిత్యావసర సహాయం అందించిన కంబాల శ్రీనివాసరావును స్థానికులు, అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు,దళితనాయకులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

రంప ఎర్రంపాలెంలో ఘనంగా ఎంపీటీసీ సత్యం పెద్దబ్బులుకు సన్మానం



గోకవరం, నవంబర్ 10, (సత్య దీపిక ఉదయం విలేకరి):గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన సత్యం పెద్దబ్బులును ఫ్రెండ్ కాకర విష్ణు, చిక్కం రమేష్, నాగిశెట్టి రాంబాబు, జాజుల అవతారం, బోదిరెడ్డి శేఖర్ ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో విజయం సాధించిన సత్యం పెద్దబ్బులు గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పలువురు ఆకాంక్షించారు. గ్రామ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

కాపు జాతి అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మిరియాల వెంకట్రావు

- ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం
- కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణ

రావులపాలెం, నవంబర్ 10.

(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)

కాపు సామాజిక వర్గ అభ్యున్నతికి, హక్కుల సాధనకు, సామాజిక ఐక్యతకు, సమాజ సంక్షేమానికి విశేష కృషి చేసి, తన జీవితాన్ని జాతి సేవకు అంకితం చేసిన మహనీయుడు కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల వెంకట్రావు అని రాష్ట్ర కాపు ఉద్యమ నేత, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ కొనియాడారు.
మంగళవారం మిరియాల వెంకట్రావు 13వ వర్ధంతిని పురస్కరించుకుని రావులపాలెంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం వద్ద ఘనంగా నివాళులర్పించారు.
శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులు నందం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణతో పాటు కాపు జేఏసీ నాయకులు అరేటి ప్రకాష్, వాసిరెడ్డి ఏసుదాసు తదితరులు పాల్గొని మిరియాల వెంకట్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా ఆకుల రామకృష్ణ, పలువురు కాపు జేఏసీ నాయకులు మాట్లాడుతూ కాపు సామాజిక వర్గ అభివృద్ధి కోసం మిరియాల వెంకట్రావు చేసిన కృషి, సమాజం పట్ల ఆయన చూపిన నిబద్ధత, సేవా దృక్పథం భావితరాలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పదవులు, హోదాలకు అతీతంగా కాపు సామాజిక వర్గ హక్కుల సాధన, జాతి ఐక్యత, అభ్యున్నతి కోసం ఆయన సాగించిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.

మహనీయులు భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారు చేసిన సేవలు, సమాజానికి అందించిన స్ఫూర్తి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆకుల రామకృష్ణ పేర్కొన్నారు. మిరియాల వెంకట్రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ సామాజిక ఐక్యత, అభ్యున్నతి, హక్కుల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని కాపు జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాపు నాయకులు నందం కాశీవిశ్వనాథ్ (కాశీ), సిద్ధిరెడ్డి శ్రీనివాస్, ఆకుల భీమేశ్వరరావు, సాధనాల సత్యనారాయణ, కె. అమ్మన్న, గోపిశెట్టి రామచంద్రుడు, ప్రజాసేవకుడు గంద్రోతు దుర్గాసురేష్, విల్ల రాము, పసుపులేటి రాధాకృష్ణ, సాధనాల శ్రీను, కర్రి లక్ష్మీనారాయణ, సాధనాల బాబీ, నాని, కాపు యువత తదితరులు పాల్గొన్నారు.

'ఇంకా ఏం అనుకోలేదు' మూవీ..

మెస్మరైజ్ చేస్తున్న ఫస్ట్ సింగిల్!



'ఇంకా ఏం అనుకోలేదు' సినిమా నుంచి 'మేఘాలు సంద్రంలో' ఫస్ట్ సింగిల్ విడుదలైంది. సింజిత్ యెర్రమిల్లి స్వరపరిచిన ఈ పాటను ఆదిత్య ఆర్కే, గోమతి అయ్యర్ ఆలపించారు. అక్షయ్ లగుసాని, కేయూరి జంట కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. ప్రణయ్ వల్లూరిపల్లి, గిరి పెమ్మసాని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబర్ 11న విడుదల కానుంది.ఇంకా ఏం అనుకోలేదు మూవీ.. మెస్మరైజ్ చేస్తున్న ఫస్ట్ సింగిల్! నేటి తరం ఆలోచనలను కనెక్ట్ అయ్యే సరికొత్త కథలతో సినిమాలు వస్తే ఆడియన్స్ కచ్చితంగా ఎట్రాక్ట్ అవుతారు. అలా యూత్‌ఫుల్ వైబ్‌తో రాబోతున్న చిత్రం 'ఇంకా ఏం అనుకోలేదు'. ఈ ప్రాజెక్ట్ నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి బజ్ క్రియేట్ చేయగా, లేటెస్ట్ గా మేకర్స్ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించి ఫస్ట్ సింగిల్‌ను బయటకు వదిలారు. కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ మెలోడీ సాంగ్ సంగీత ప్రియులను ఎంతగానో అలరిస్తోంది.'మేఘాలు సంద్రంలో' అంటూ సాగే ఈ రొమాంటిక్ ట్రాక్‌కు సింజిత్ యెర్రమిల్లి ఫ్రెష్ ట్యూన్‌తో కంపోజ్ పోశారు. కథానాయకుడు అభి తన మనసులోని ప్రేమ భావాలను వ్యక్తం చేసే తీరును కిట్టు విస్సాప్రగడ క్యాచీ లిరిక్స్‌తో నేటి ట్రెండ్‌కు తగినట్లుగా రాశారు. ఆదిత్య ఆర్కే, గోమతి అయ్యర్ పాడిన విధానం ఈ పాటకు మెయిన్ హైలైట్‌గా నిలిచింది.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

మరణంతో పోరాడి ఓడిన యువకుడు...

దాతల సాయానికి కంటతడి పెట్టిన అర్చక తండ్రి



అమలాపురం, నవంబర్ 10 (సత్య దీపిక ఉదయం విలేకరి) : ఆశీర్వాదం ఇచ్చే అర్చకుడి చేతులు కొడుకు ప్రాణం కోసం చాపినా, కాలం కనికరించలేదు. తీవ్ర రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ మెడికవర్ ఆసుపత్రిలో మరణంతో పోరాడి ఓడిన అమలాపురం శ్రీ సుబ్బాలమ్మ దేవాలయ అర్చకులు కె. సత్యనారాయణమూర్తి కుమారుడు కల్దారి పరశురామ్ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. యువకుడి ప్రాణాలు కాపాడేందుకు 'మండేల బాబీ' వాట్సాప్ గ్రూపులో స్పందించి, సుమారు రూ. 2 లక్షల వరకు తక్షణ ఆర్థిక సాయం అందించిన దాతలందరికీ పరశురామ్ తండ్రి సత్యనారాయణ మూర్తి కన్నీటి పర్యంతమై వినమ్ర కృతజ్ఞతలు తెలిపారు.

కన్నీరు మున్నీరవుతున్న కుటుంబం:

అర్చకుడి ఇంట ఈ ఘోర విషాదం తీరని లోటును మిగిల్చింది. కొడుకును కాపాడుకోవడానికి ఆ తండ్రి పడిన ఆవేదన, చూపిన తాపత్రయం ఊరందరినీ తీవ్రంగా చలింపజేసింది. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం దాతలు అందించిన ఉదారత కొడుకు చికిత్స ఖర్చులకు ఉపయోగపడిందని, ఈ క్లిష్ట సమయంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన భావోద్వేగంతో తెలిపారు.

అర్నబ్ తుఫాన్ బాధితులకు రేషన్ నిత్యావసర సరుకుల

పంపిణీలో పారదర్శకత పాటించాలి...జక్కంపూడి కిరణ్



అమలాపురం, నవంబర్ 10 (సత్య దీపిక ఉదయం విలేకరి) : కోనసీమ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిల్లాలో అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుఫాన్ బాధితులకు అంది స్తున్న రేషన్ నిత్యావసర సరుకుల కిట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ జిల్లా అధికారులను కోరారు. జిల్లాలో తుఫాన్ బాధితులుగా గుర్తించిన అర్హులైన కుటుంబాలు ఎంతమంది? గ్రామాలు, వార్డుల వారీగా ఎంతమందికి రేషన్ కిట్లు అందిస్తున్నారు? ఒక్కో కుటుంబానికి ఏయే నిత్యావసర సరుకులు ఎంత పరిమాణంలో పంపిణీ చేస్తున్నారు? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎంతమేరకు సరుకులు కేటాయించారు? ఇప్పటివరకు ఎంతమందికి పంపిణీ చేశారు? ఇంకా ఎంతమందికి పంపిణీ చేయాల్సి ఉంది? అనే పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రస్తుతం రేషన్ కిట్ల పంపిణీపై ప్రజల్లో అనేక అపోహలు, సందేహాలు నెలకొన్నాయని, అధికారిక వివరాలను బహిరంగంగా వెల్లడించడం ద్వారా వాటిని నివృత్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం అందిస్తున్న నిత్యావసర సరుకులు అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి చేరాలని, ఎక్కడా అనర్హులకు లబ్ధి చేకూరకుండా, అర్హులైన పేదలకు అన్యాయం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జక్కంపూడి కిరణ్ కోరారు. పేదవాడికి అందాల్సిన ప్రభుత్వ సహాయం ప్రతి ఒక్కరికీ చేరాలి. రేషన్ కిట్ల పంపిణీలో పూర్తి పారదర్శకత ఉండాలి.

త్రయంబకేశ్వరస్వామి ఆలయంలో విశేష అలంకరణలు



అమలాపురం, నవంబర్ 10 (సత్య దీపిక ఉదయం విలేకరి) : అమలాపురం రూరల్ మండలం పాత బండారులంకలోని శ్రీ భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వరస్వామి ఆలయంలో పవిత్ర కార్తీక మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని పుష్పాలంకరణ, వస్త్రాలంకరణ కార్యక్ర మాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని మూల విరాట్టులకు విశేష వస్త్రాలు, పూలమాలలతో అలంకరణలు చేశారు. ముందుగా కొండా సాయి ప్రకాష్ దంపతులు వినాయకుడికి అష్టద్రవ్య అభిషేకాలు నిర్వహించారు. శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ధర్మకర్త పిచ్చిక వెంకన్న దంపతులతో పాటు పలువురు భక్తులు హాజరయ్యారు. శ్రీ గుమ్మడి సద్గురు సత్యనారాయణ పౌరోహిత్యం వహించగా, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో పూర్తి అవగాహనతో

వ్యవహరించాలి - జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు



అమలాపురం, నవంబర్ 10 (సత్య దీపిక ఉదయం విలేకరి) : గ్రామ పంచా యతీ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు విధానం, కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల నిర్వహణ, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి తదితర అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ తదితర ఎన్నికల ప్రక్రియలపై రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థు లకు అవసరమైన మార్గదర్శకాలు అందించడంతో పాటు, రాజకీయ పార్టీలకు కేటాయించిన ఎన్నికల గుర్తుల వివరాలను ముందుగానే తెలియజేయాలన్నారు. ఓటర్లు తమకు కేటాయించిన గుర్తులను సులభంగా గుర్తించేలా అవగాహన కల్పించాలని, బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ ఓటరు స్లిప్పులు పంపిణీ చేసి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె. శాంతికుమారి, రామచంద్రపురం డీఎల్‌డీవో అబ్రహం లింకన్, పి.ఎస్.హెచ్.ఎం. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎం. మురళీకృష్ణ, జిల్లా మాస్టర్ ట్రైనర్ ఎం.వి. రాంబాబు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు

(గత సంచిక తరువాయి) పైన చెప్పిన దేవతాస్థానాలకు సగుణ పరంగానే కాక, నిర్గుణ పరంగా కూడా అర్థాలున్నవి. ఆ అర్థాలు అన్నీ జ్ఞానమార్గంలో ఆ పరమాత్వ తత్వాన్నే వివరిస్తున్నాయి. కావున ఆ దేవతా స్థానాలన్నీ అగస్త్యాశ్రమంలో సాధకునకు పొదగట్టినవి. ఆ దర్శన సమయంలో అగస్త్యుడు (అనగా నిశ్చతతో నివసించే పరబ్రహ్మతత్వం) అక్కడకు వచ్చినట్లు, తన లోని జీవప్రకృ తులతో సహా సాధకుడు ఆ తత్వాన్ని ఆకళింపు చేసుకొన్నట్లుగా అంతరార్థం చెప్పడం జరిగింది. ఆయా దేవతా స్థానాలకు నిర్గుణపరంగా చెప్పాలంటే బ్రహ్మస్థానం అనగా వేదం, అగ్నిస్థానం అన గా పరమాత్ముని ఆదితత్వం అగ్ని అని, తేజస్వరూపమనీ, భాస్కర అనగా ప్రకాశతత్వం అని, జ్ఞానజ్యోతిని ప్రసాదించే వాడని, విష్ణుస్థానం అనగా సర్వవ్యాపకతత్వంయని, సోమస్థానం అంటే స ం ఉమ, ఉమ అనగా ప్రకృతి సంపద, భగస్థానం అనగా భగ అనగా షడ్గుణైశ్వర్య సంపద అనగా షడ్గుణములు పుట్టుట, పెరుగుట, స్థిరపడుట, వంగుట, పతన స్థితి, శానస్థితి అను షడ్భావ వికారములతో నున్న ప్రకృతి యొక్క ఐశ్వర్యం అంటే పరిపాలించు తత్వం, ఈశ్వరస్థానం అదే భగస్థానం, కుబేరస్థానం అనగా దేహము, భూసంబంధమైన స్థానం, ధాతృవిధాతృల స్థానం అనగా జనన మరణ తత్వం, మహేంద్ర స్థానమనగా అవినాశతత్వం, వాయుస్థానమనగా ప్రాణ వాయుతత్వం, నారాయణ స్థానమనగా జ్ఞానాన్ని నడిపే తత్వం, అనంత స్థానం అనగా అంతములేని తత్వం, గాయత్రీ స్థానం అనగా తన్ను జపించిన వాడిని రక్షించే మంత్ర తత్వం, అది జ్ఞానతత్వం. వసుస్థానం అనగా విజ్ఞాన ప్రకాశతత్వం పాశహస్త స్థానం అనగా కర్మపాశాలు, వాసనలు హస్తమందు కలతత్వం, కర్మలను అనుసరించు జీవులను నడిపే వాసనాతత్వం, కార్తికేయ స్థానం అనగా కర్మతత్వం, వాసనాతత్వానికి కారణమై యుంటుంది. ధర్మస్థానం అనగా సహజంగా దానంతట అదే జరిగే సహజ ధర్మతత్వం, దైవ స్వభావతత్వమే ధర్మస్థానం ఈపైన చెప్పబడిన స్థానాలు, తత్వాలు రాముడు (నిశ్చలస్థితి నొంది బ్రహ్మసాక్షాత్కార స్థితి పొందిన సాధకుడు) అగస్త్యుని ఆశ్రమంలో నిశ్చలతత్వంలో లీనమై యున్నవని గ్రహించాడు అని అంతరార్థం. ఈ విధములైన పరమాత్మ తత్వాలన్నీ అగస్త్యు ఆశ్రమం అంటే మనోనిశ్చల స్థితిలో ధ్యోతకమయ్యే పరమాత్మ తత్వంలో చోటుచేసుకొని ఉన్నాయి. ఆ తత్వాలన్నీ అగస్త్యుతత్వాలే గనుక ఈ విధంగా సాధకుడు సర్వతత్వమయుడైన వానినిగా పరమాత్మను అర్థం చేసుకున్నాడు. అనేదే ఈ దేవతాస్థాన దర్శనంలోని అంతరార్థరహస్యం.

సగుణ రూప వాచ్యార్థంతో చెప్పినా అన్నిటినీ అంతరార్థపరంగా జ్ఞానమార్గంలో నిర్గుణ తత్వాలుగా అర్థం చేసుకోవాలి. అగస్త్యుడు అగ్నికి హెరామం చేసి అర్ఘ పాద్యాదులతో రామునికి పూజ చేసాడు అనగా అగ్ని అంటే శ్రేష్ఠమైన జ్ఞానప్రకాశాన్ని, ఆ తేజస్సును ప్రజ్వలింప చేసి సాధకునిలోని ఆత్మజ్ఞాన తత్వాన్ని వృద్ధి చేశాడు అని అర్థం. అద్వైత స్థితిని సాధకునిలో పాదుకొల్పడమనేదే అగస్త్యుడు రామునికి పూజ చేశాడు అని చెప్పడంలో అర్థం. అగస్త్యుడు రామునకు దివ్యమైన వైష్ణవ మహాధనస్సు ఇస్తూ ఇది విశ్వకర్మ నిర్మించేడు. అమోఘమైనది. సూర్య తేజస్సు సదృశమైనది అని చెప్తాడు. విశ్వకర్మ అనగా సమస్త కర్మలకు స్థాన భూత కర్మవాసన అదే జీవతత్వం. ఈ జీవతత్వం అమోఘమైనది. ఇది వ్యర్థం కానిది. దీనితో నిత్యమూ సర్వకాలమూ సర్వప్రకృతి తనలో పరమాత్మను ధరిస్తూ నడక సాగిస్తుంది. ఇది సూర్యతేజస్సు సదృశమైనది అనగా సూర్యుని వలె ప్రకాశిస్తూ తమస్సును చేధించుకుంటూ యుండేది. అనగా వాసనావృతం తొలగించుకున్న నిర్మల జీవాత్మ యొక్క తత్వం, అదే పరమాత్మ తత్వంగా మారడం అని అర్థం. ధనస్సు అనగా శత్రు నాశనం చేసేది. ధనస్సును వశపరచు కొనడమంటే మాయావాసనావృతం కాని జీవాత్మను సాధకుడు తన వశం చేసుకోవడం అప్పుడు ఏ కర్మవాసనలూ నిన్ను అంటవు అని చెప్పడం. అట్టి తత్వాన్ని సాధకునకు ప్రసాదించడమే అగస్త్యుడు వైష్ణవ ధనస్సును రామునకు ప్రసాదించడం లోని అంతరార్థం. అగస్త్యుడు ధనస్సుతో పాటు భాస్కరతేజస్సు కలశరములు, అక్షయ తూణీరద్వయము, వెండి ఒరలో పెట్టి యుంచిన సూర్యతేజస్సు గల ఖడ్గం కూడా రామునకు 'నీ విజయం కోసం' ఇస్తున్నాను అని ఇస్తాడు. సాధకునకు కావలసిన సాధనా సామాగ్రిని సమకూర్చడమే వైష్ణవ చాపం, అక్షయ తూణీరాలు అందలి శరములు, వెండి ఒరతో కూడిన ఖడ్గం ప్రసాదించేడు అన్న దానికి అంతరార్థం. నిశ్చలతత్వ భగవంతుడు సాధకునకు ఎప్పుడూ భవిష్యత్తులో సాయపడే సాధనసంపత్తిని ఇస్తాడనేది ఇందలి రహస్యం. శరములు అనగా వానరులు, తూణీరద్వయం అనగా వేద వేదాంత స్వరూపాలు వెండి ఒరయే అంజనేయుడు (బుద్ధి), అందులోని ఖడ్గమే సుగ్రీవుడు (విశుద్ధ తత్వం), సూర పుత్రుడు, సూర్య తేజస్సు గల ఖడ్గం. సాధకునికి (రామునికి) అగస్త్యుడు సాధనాసంపత్తిని ఇవ డం అనగా అంతరార్థం భవిష్యత్తులో నడిచే కథలో వానరులతో, ఆంజనేయునితో, సుగ్రీవు మైత్రితో ఎలా ఆనందరూప పరబ్రహ్మతత్వాన్ని ప్రకాశింపచేసే విశుద్ధత్వంతో సాధకుడు నిశ్చ తత్వాన్ని సాధించేడు అనే దానికి నాంది ఇది. (ఇంకా ఉంది)

పంట నష్ట పరిహారం సాగు రైతులకే ఇవ్వాలి : కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వళ్ళు రాజబాబు



తాళ్లరేవు, నవంబర్ 10 (సత్యదీపిక ఉదయం విలేకరి) : తాళ్ళరేవుమండల రెవెన్యూ ఆఫీసు వద్ద కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వళ్ళు రాజబాబు మాట్లాడుతూ. హర్నబ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన సాగు రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎకరానికి 30 వేల రూపాయలు పైబడి పెట్టుబడి అంతా పెట్టిన తర్వాత చేతికొచ్చే సమయానికి ఇలా తుఫాను వల్ల నష్టం జరిగిందని .తుఫాను దెబ్బకు వ్యవసాయ పొలాలు వరి కుళ్ళిపోయి దుర్గంధం వస్తుందని. వాటిని మాసూలు చేసే పరిస్థితి లేదని. అందుచేత ప్రభుత్వం రైతాంగానే ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ మరియు ఆర్ బి కే సిబ్బంది పరిశీలించి సాగులో ఉన్న రైతుకు మాత్రమే పరిహారం ఇవ్వాలని .సాగు చేయని బూ యజమానులకు పరిహారం ఇవ్వడం వల్ల ఉపయోగం లేదన్నారు .రెండవ పంటకు వెళ్లాలంటే చేతిలో చిల్లు గవ్వలేక పరిస్థితులు ఉన్నాయన్నారు. అందుకని ప్రభుత్వం పంట నష్టపరిహారం కౌలు రైతులకు ఇవ్వాలని. రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని .రెండవ పంటకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని. వారు కోరారు .ఈ కార్యక్రమంలో దడాల వాడపల్లి. మాత సుమన్ .గుబ్బల పండు .పలివెల శేషారావు .పలివెల రాము. రాయుడు సత్యనారాయణ. రెడ్డి శ్రీనివాసు. కొంకేనాగారావు. కాళ్ల శ్రీను. దొమ్మేటి కోటేశ్వరరావు. మరియు కౌలు రైతులు పాల్గొన్నారు.

బండారులంకలో కొత్త రాజకీయ ప్రతిపాదన!

- శెట్టిబలిజ నేతకు సర్పంచ్ పీఠం ఏకగ్రీవంగా ఇద్దామా?

- ముందుకొచ్చిన వైసీపీ బీసీ, ఎస్సీ నేతలు.. గ్రామ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ!



అమలాపురం, నవంబర్ 10 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : బండారులంక గ్రామ పంచాయతీ రాజకీయాల్లో ఓ ఆసక్తికరమైన ప్రతిపాదన తెరపైకి వచ్చింది. గ్రామ సర్పంచ్ పదవిని శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన సమర్థుడైన నాయకుడికి ఏకగ్రీవంగా కట్టబెట్టి గౌరవిద్దామని వైఎస్సార్‌సీపీకి చెందిన బీసీ, ఎస్సీ నేతలు సంచలనాత్మక పిలుపునిచ్చారు. అభ్యర్థి తెలుగుదేశం పార్టీకి చెందినవారైనా, వైఎస్సార్‌సీపీకి చెందినవారైనా తమకు అభ్యంతరం లేదని ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీ యాంశంగా మారింది. మంగళవారం వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుత్తుల సత్తిబాబు అధ్యక్షతన జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఈ ప్రతిపాదనను నేతలు తెరపైకి తీసుకొచ్చారు. బండారులంక గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు శెట్టిబలిజ సామాజికవర్గానికి సర్పంచ్ పదవి దక్కలేదని వారు గుర్తుచేశారు. మారుతున్న సామాజిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఈసారి ఆ సామాజికవర్గానికి అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనకు టీడీపీలోని దేవాంగ, ఎస్సీ నేతలతో పాటు ఇతర సామాజికవర్గాల నాయకులు కూడా సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అమలాపురం రూరల్ మండలంలోని మరో ప్రాంతానికి చెందిన వ్యక్తికి బండారులంక ఎంపీటీసీగా అవకాశం కల్పించి ఎంపీపీ స్థాయికి తీసుకెళ్లినప్పుడు, స్థానికంగా పుట్టి పెరిగిన శెట్టిబలిజ నాయకుడికి సర్పంచ్ పదవి ఇచ్చేందుకు టీడీపీ నేతలు ఉదారంగా ముందుకొస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకతీతంగా సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ చేసిన ఈ ప్రతిపాదనకు టీడీపీ నాయకత్వం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. నిజంగానే ఏకగ్రీవానికి మార్గం సుగమమవుతుందా? లేక రాజకీయ సమీకరణాలు అడ్డుపడతాయా? అన్నది వేచి చూడాలి. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నేతలు సరేళ్ల రామకృష్ణ, వసా దొరబాబు, కామిశెట్టి శ్రీను,ఇనుమర్తి లింగమూర్తి,దొమ్మటి శివయ్య, దంగేటి రుద్ర, వాసంశెట్టి సత్యనారాయణ, దంగేటి సత్తిపండు, చింతా ఉమా మహేశ్వరరావు, జాన గణేష్, పెదపూడి బాబురావు, మట్టపర్తి బూరయ్య, జొన్నాడ బాబ్జి, కోరుకూరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

జనుపల్లిలో ఘనంగా గోవర్ధనగిరి పూజ మహోత్సవం

ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నల్లా శ్రీధర్



అమలాపురం, నవంబర్ 10 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : ఇస్కాన్ అమలా పురం ఆధ్వర్యంలో జను పల్లిలో మంగళవారం శ్రీ గోవర్ధనగిరి పూజ మహోత్స వాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు హరినామ సంకీర్తన, కృష్ణకథ, గోపూజ, గోవర్ధనగిరి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుడు ఇంద్రుని అహం కారాన్ని అణచి, కుండపోత వర్షాల నుంచి బృందావన వాసులను రక్షించేందుకు గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన ఘట్టాన్ని స్మరించుకున్నారు. పండ్లు, కూరగాయలు, అన్నంతో గోవర్ధన పర్వతాన్ని రూపొందించి శ్రీకృష్ణుడికి నైవేద్యంగా సమర్పిం చారు. ఇస్కాన్ మేనేజర్ శివానంద నిమాయి దాస్, పూజారి సత్య జగన్నాథ్ దాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. అమలాపురం మున్సిపల్ చైర్మన్ నల్లా శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిద శ్రీను, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి వాసంశెట్టి జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనుపల్లి, రావుల చెరువు గ్రామాలకు చెందిన భక్తులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ను కలిసిన కోనసీమ జిల్లా నేతలు



అమలాపురం, నవంబర్ 10 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్‌ను మంగళవారం విజయవాడలో అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమలాపురం మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున కౌన్సిలర్‌గా విజయం సాధించిన మోకా వెంకట సుబ్బారావును మాధవ్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోకా వెంకట సుబ్బారావు పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి యాళ్ళ దొరబాబు, బీజేపీ సీనియర్ నాయకులు పాలూరి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



విజయతీరాలు..!



- ఓ కోయిలా నవీన్ , కవి, రచయిత, గాయకుడు, సంగీతదర్శకుడు

పడిలేచే పయనంలో
ప్రతి అడుగు పద్మవ్యూహం
ప్రతి మలుపూ ఓ పరీక్ష
ప్రతి మజిలీ ఓ పరిశ్రమ

ముళ్లబాటలో ప్రయాణం ముంచుకొచ్చే సమస్యల సంద్రం
ఊహించని ఒడిదుడుకులు ఊపిరాడని ఇబ్బందులు

కష్టాలు కడలై ఎదురొచ్చినా
నష్టాలు నిప్పులై దహించినా
కాలం కత్తులై కాటేసినా
కన్నీళ్లు కట్టలు తెంచుకు వస్తున్నా!
కుంగిపోని కృతనిశ్చయం కావాలి
చెదరిపోని చిత్తస్థైర్యం రావాలి
ఓటమిలోనూ ఓర్పు ఉండాలి
గాయాల గేయాలలో గమ్యం కనిపించాలి!

అడ్డంకులే ఆత్మబలానికి
ఆలంబనలై
అవమానాలే ఆవేశానికి
ఇంధనమై
అనుభవాలే ఆయుధ సాయుధాలై ఆత్మవిశ్వాసమే అక్షయ
కవచమై

అడుగడుగునా ఎదురయ్యే...
అగ్నిపరీక్షలను ఓర్పుతో దాటాలి
అలుపెరుగని ఆత్మస్థైర్యంతో
అవరోధాల అంతుచూడాలి

పట్టుదలే ప్రాణంగా
సహనమే సహచరిగా
సాగినప్పుడే సఫలత సొంతమై
విజయతీరాల వెలుగులు
మన పాదాలను పలకరిస్తాయి...!

చైతన్యాస్త్రం



- సుబ్బెళ్ళ వెంకట మహాలక్ష్మి రెడ్డి, అమలాపురం.

ఆనందపు క్షణాలను హరించే ఒక విషపు బీజం మెదడులో మొలకెత్తుతున్నప్పుడు...

నరనరాల్లో ఆ పాత కాలపు జ్ఞాపకాలు నిశ్శబ్దంగా శరీరమంతా వ్యాపించాయి.

నిశీధిలో కంటికి కనిపించని ప్రతీ శత్రువుతో పోరాడుతూ మనసు అలసిపోయింది...

ఓదార్పుకై ఆ కళ్ళు దీనంగా సాయం కోసం వెతికాయి...

అప్పుడు అర్థమయ్యింది ఆ మనసుకి...
కష్ట కాలంలో తనని తానే ఓదార్చుకోవాలి అని.

భయం గోడలు కూల్చి అందమైన సామ్రాజ్య స్థాపన ఒక్క అడుగుతోనే సాధ్యం.

ఆత్మస్థైర్యమే
ఆభరణంగా...
కదిలే ప్రతీ అడుగులో విజయ దరహాసం వికసించి,

నీలో జ్వలించే చైతన్యమే అస్త్రమై
భయపు తాలుకు అవశేషాలను హరించి...

అజ్ఞానపు నిశీధిలో జ్ఞాన జ్యోతిని వెలిగించే నిత్య చైతన్యాగ్ని నీలో రగులుతూనే ఉండాలి.

అదే
శౌర్య సామ్రాజ్య స్థాపనకు అంకురార్పణ కావాలి.

బ్రతుకు పుస్తకం



- సుధారాణి గుండవరపు, గుంటూరు

పుట్టిననాటి నుండి పెరిగే వరకు
జీవితపు బాటలో ఎదురయ్యే ముళ్ళకంచెలను

మెల్లి మెల్లిగా దాటుతూ, పడుతూ లేస్తూ

బాల్యం నుండి ఎదురుపడుతున్న మృగాలను ఎదిరిస్తూ

కొన్ని చోట్ల అలసి సొలసి ఓడిపోవలసిన పరిస్థితిలో

కళ్లనుంచి కారే రక్తపు ధారలను,

వంటి మీద పడే పంటి గాట్లను పంటిబిగువవున భరియిస్తూ,

ఏమిచేయలేని నిస్సహాయస్థితిని దాటి ఛిద్రమైన బ్రతుకును

మంచి జీవితపు బాటగా మలచుకోవాలని ప్రయత్నిస్తూ,

ఇనుమును కాల్చే అగ్నికి
తట్టుకొని,

నలుగురికి
ఉపయోగపడే వస్తువులా నిలవాలనే ఆకాంక్షతో

గుండెను మండే సూర్యునిలా తయారుచేసి,

రక్కసిమూకల నడుం విరగ్గొట్టి

సమాజంలో తనకంటూ ఒక స్థాయిని, గుర్తింపును
తెచ్చుకోవాలని

ఈ జగన్నాటకంలో ఏదో ఒక పాత్రగా మిగిలిపోకుండా,

తన బ్రతుకు పుస్తకంలో తనకంటూ ఒక పేజీని నిలుపుకోవాలనే
ప్రతి మహిళకు ఇది అంకితం.













జాతీయ తెలుగు దినపత్రిక

సత్య దీపిక

ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి

తెలంగాణ ఆత్మగౌరవ గళం.. ప్రజాకవి స్వర్గీయ అందెశ్రీ

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాదు,సత్యదీపిక ఉదయం :





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ ఆత్మగౌరవ గళం.. ప్రజాకవి స్వర్గీయ అందెశ్రీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా, పాటను ఉద్యమ గళంగా మలిచి తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని తన సాహిత్యం ద్వారా ప్రజల హృదయాల్లో నింపిన యోధుడని స్మరించుకున్నారు. కవిగా, రచయితగా, విమర్శకుడిగా, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఆయన అందించిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ రచనలు ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన తీరును గుర్తుచేసుకున్నారు. 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' గీతం ద్వారా తెలంగాణ తల్లి వైభవాన్ని, ఈ నేల సంస్కృతి, సంప్రదాయాలను, ప్రజల ఆకాంక్షలను అద్భుతంగా ఆవిష్కరించిన మహాకవి అని కొనియాడారు. అందెశ్రీ కలం నుంచి జాలువారిన ప్రతి అక్షరం తెలంగాణ చరిత్రకు సాక్ష్యంగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన అందెశ్రీ సాహిత్యం, పాటలు, ఆశయాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణ నేల ఉన్నంతకాలం తెలంగాణ భాష,యాస,సంస్కృతి బతికున్నంతకాలం. అందెశ్రీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.



పోలీసుల పనితీరుతోనే రాష్ట్ర ప్రతిష్ఠ!

నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి.. ప్రొబేషనరీ డీఎస్పీలకు సీఎం రేవంత్ రెడ్డి ఉద్బోధ

హైదరాబాద్, సత్యదీపిక ఉదయం :

పోలీసు అధికారుల పనితీరుపైనే ప్రభుత్వ ప్రతిష్ఠ, రాష్ట్ర గౌరవం ఆధారపడి ఉంటాయని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ డీఎస్పీలు నిబద్ధత, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పది మంది డీఎస్పీలు సమర్థంగా పనిచేస్తే పది రాష్ట్రాల్లో తెలంగాణ ప్రతిష్ఠ పెరుగుతుందని పేర్కొన్నారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలో నిర్వహించిన ప్రొబేషనరీ డీఎస్పీల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. పోలీసు శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కొత్త అధికారులపై ఉందన్నారు. బాధితుల సమస్యలను ఓపికగా విని, వాటిని అర్థం చేసుకుని (మిగితా...9లో)



జిల్లాలో బ్యాంకింగ్ సేవలను విస్తరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణ సదుపాయాలు కల్పించాలి

- రైతులకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో బ్యాంకింగ్ సేవలను విస్తరించి, బ్యాంకింగ్ సదుపాయాలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు ఆర్థిక సేవలను చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ నటరాజ్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి.ఓ శ్రీనివాస్ వెన్న, నాబార్డ్ డి.డి.ఎం. వీరభద్రుడు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రితేష్, ఎ.డి.సి.సి.సి. ఈ.ఓ.విశ్వేశ్వర్‌లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా తలసరి ఆదాయం, పారిశ్రామిక రంగం, మైనింగ్ వంటి రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. బ్యాంకింగ్ సదుపాయాలు తక్కువగా ఉన్న ప్రాంతాలు, బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాలు, ప్రత్యేకించి పి.వి.టి.జి. జనాభా నివసించే గుర్తించిన 135 ప్రాంతాలతో పాటు మరో 400కు పైగా ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవల విస్తరణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు ప్రైవేట్ రంగ బ్యాంకులు ఆర్థిక సమ్మిళిత బాధ్యతను స్వీకరించి సేవలను విస్తరించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగం నష్టపోయే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను కల్పించే అనుబంధ వ్యవసాయ రంగ కార్యకలాపాలను ప్రోత్సహించాలని తెలిపారు.



రైతులకు మరింత అండగా బ్యాంకింగ్ సేవలు అందించాలని, కరువు పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ, అనుబంధ దీర్ఘకాలిక రుణాలను రీ షెడ్యూల్ చేసి రైతులకు అందించాలని, అవసరం ఉన్న రైతులకు అర్హతలను పరిశీలించి అదనపు రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు, ఇతర స్వల్పకాలిక రుణాలకు అర్హత కలిగిన రైతుల దరఖాస్తులను సానుకూల దృక్పథంతో పరిశీలించి రుణ సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కరువు పరిస్థితుల కారణంగా రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఆర్.బి.ఐ, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ, సంబంధిత బ్యాంకుల మార్గదర్శకాల ప్రకారం స్వల్పకాలిక పంట రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా పునర్వ్యవస్థీకరించే చర్యలు చేపట్టాలని సూచించారు. తద్వారా రైతులకు రుణ చెల్లింపులలో వెసులుబాటు కలిగి, తిరిగి ఆర్థికంగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రుణాల చెల్లింపులు, రీపేమెంట్ తదితర అంశాలలో సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత బ్యాంకర్లు, సెర్ప్, మెప్మా సిబ్బంది సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రుణాల వసూళ్లు, ఇతర సమస్యల విషయంలో ఇబ్బందులు ఎదురైతే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సహకారం అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బ్యాంకులు ఆర్థికంగా ఆరోగ్యకరంగా ఉండటంతో పాటు, మంచి క్రెడిట్ చరిత్ర కలిగిన వ్యక్తులు, కష్టపడి పనిచేసి వ్యాపారాలను అభివృద్ధి చేసుకునే సామర్థ్యం ఉన్న సంస్థలకు రుణాలు అందించాలని సూచించారు. రుణ దరఖాస్తులను తిరస్కరించే సందర్భంలో స్పష్టమైన కారణాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, తిరస్కరణకు గల కారణాలు తెలియజేస్తే వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యా రుణాలు, ఇతర అవసరాల కోసం రుణాలు కోరే విద్యార్థులు, అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వ విధానాలు, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వృత్తి విద్యా కోర్సులు అభ్యసించాలనుకునే విద్యార్థులకు రుణ సదుపాయాలు కల్పించి వారి భవిష్యత్తుకు తోడ్పడాలని తెలిపారు. బ్యాంకులు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, వ్యాపార ప్రతినిధుల సేవలను కొనసాగించి మరింత పెంచాలని సూచించారు. బి.సి. కేంద్రాలను మూసివేయకుండా, బ్యాంకింగ్ సదుపాయాలు లేని ప్రాంతాలలో వాటి సంఖ్యను పెంచాలని తెలిపారు. జిల్లాలో కేవలం ఒకటి, రెండు శాఖలతోనే పరిమితమై వ్యాపారాన్ని విస్తరించాలని భావిస్తే ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధ్యం కాదని, గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలను విస్తరించడం ద్వారా ప్రజలకు ప్రయోజనం కలగడంతో పాటు బ్యాంకులకు డిపాజిట్లు, ఇతర వ్యాపార అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. జిల్లాలోని బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ప్రజలు, రైతులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపార సంస్థలు, ఇతర వర్గాలకు మెరుగైన ఆర్థిక సేవలు అందించాలని తెలిపారు.

చేయూత పింఛన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ క్షుణ్ణంగా జరపాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్,సత్యదీపిక ఉదయం : చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ క్షుణ్ణంగా జరగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పింఛను దరఖాస్తుల వివరాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. అర్హులందరికీ పింఛన్ వచ్చేలా చూడాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు పింఛన్లు మంజూరు కాకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పరిశీలన జరపాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయికి వెళ్ళి పారదర్శకంగా పరిచూడాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు, వయోవృద్ధులు, వితంతువులు, ఇతర కేటగిరీల వారీగా వచ్చిన వివరాలను, ఆధార్, రేషన్ కార్డు తదితర ధ్రువీకరణ పత్రాలను నిశితంగా తనిఖీ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దరఖాస్తుల పరిశీలనలో ఎటువంటి సందేహాలు ఉన్న పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌డీడీ జాబితాలో ఉన్న వారికి

మరో అవకాశం

- అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు

అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితా నుంచి ఏఎస్‌డీడీ జాబితాలో నమోదు అయినా వారికి తమ ఓటు హక్కు ను పొందెందుకు ఎన్నికల కమిషన్ మరో





అవకాశం కల్పించందని అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో ఆయన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఏఎస్‌డీడీ జాబితాలో పేర్లు ఉన్నవారు మరోసారి అనెక్సర్ -ఏ ఎన్యుమరేషన్ ఫారం నింపి సమర్పించడం ద్వారా ఓటరు జాబితాలో తమ పేరును పునరుద్ధరించుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. స్థానికంగా ఉండి ఇంతవరకు ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వనివారు అనెక్సర్-బి ద్వారా సమర్పించాలన్నారు. అలాగే నివాసం మారినవారు అనెక్సర్ -సి నింపడంతో పాటు నివాస ధ్రువపత్రం సమర్పించావాల్సి ఉందన్నారు. అయితే ఇది కేవలం ఏఎస్‌డీడీ జాబితాలో ఉన్నవారికే మరో అవకాశం ఉందాని, ఈ నెల 21వ తేదీలోగా సంబంధిత ప్రక్రియను పూర్తి చేయవలసి ఉందన్నారు. ఈ విషయం పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ఓటర్లకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వరరావు, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల పర్యవేక్షణ అధికారి నలందప్రియ, నాయబ్ తహసీల్దార్ మధుసూదన్, వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను

త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, పనులను గుర్తించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి అధికారులతో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, పెండింగ్ దరఖాస్తులు,



అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నంబర్ 76, 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులు, భూ భారతి కార్యక్రమం, భూముల రీ-సర్వే, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జి.ఓ. నం. 76, 58, 59 లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు.

మిగితా....8

ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్

- ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీలక పారిశ్రామిక సంస్థలకు పటిష్ట భద్రత కల్పించడంపై ప్రత్యేక నిఘా ఉంచాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



9లో

తహసిల్దార్ కార్యాలయాన్ని

ఆకస్మికంగా తనిఖీ చేసిన

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, (సత్యదీపిక ఉదయం)

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి



పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, పనులను గుర్తించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి అధికారులతో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, పెండింగ్ దరఖాస్తులు, అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నంబర్ 76, 58, 59 క్రింద వచ్చిన దరఖాస్తులు, భూ భారతి కార్యక్రమం, భూముల రీ-సర్వే, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జి.ఓ.నం.76, 58,59 లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్దీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకొని,ప్రజలకు సంబంధించిన సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శద్ధ పెట్టాలి- డిఎల్పీఓ సతీష్

తాండూరు, (సత్యదీపిక ఉదయం)

గ్రామంలో వీధులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మేర సతీష్ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం తాండూరు మండలంలోని రేచిని, కొత్తపల్లి గ్రామ పంచాయతీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అందుతున్న తాగునీటి సరఫరా తదితర అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇంకుడు గుంతలు (సోక్‌పిట్స్), తాగునీటి బోరుబావుల రీచార్జ్ పిట్ స్థితిగతులు, పారిశుధ్య పనుల తీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద వీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం గ్రామంలోని తాగునీటి బోరుబావులు, మిషన్ భగీరథ నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించిన ఆయన, గ్రామస్తులకు ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నిరంతరం శుద్ధజలం అందించాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా పైపులైన్ల లీకేజీలు లేదా మోటార్ల మరమ్మతులు ఉంటే వెంటనే సరిచేయాలని ఆదేశించారు. గ్రామంలో వీధులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.విధుల పట్ల అలసత్వం వహించినా, ప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనుల్లో నాణ్యత లోపించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, లక్ష్మన్, సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో, పూర్తి వివరాలతో సిద్ధం చేయాలి ...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణలో భాగంగా అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో, పూర్తి వివరాలతో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు సంబంధించి ప్రభుత్వ శాఖల వారీగా చేపట్టవలసిన అభివృద్ధి పనులు,



నిర్వహణ పనులు, భూసేకరణ, విద్యుత్ ఛార్జీలు, ఇరిగేషన్ తదితర అవసరాలకు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను ఖచ్చితమైన అంచనాలతో సిద్ధం చేయాలని తెలిపారు. అన్ని శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులు, ప్రొవిజన్లకు సంబంధించిన వివరాలను తెలియజేయడంతో పాటు గ్రూపులలో కూడా షేర్ చేయడం జరిగిందని, సంబంధిత అధికారులు మరోసారి సమగ్రంగా పరిశీలించి ఏవైనా అంశాలు చేర్చవలసి ఉన్నా, ప్రతిపాదనలలో తప్పిపోయిన పనులు ఉన్నా వెంటనే వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రతి పనికి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సరైన అంచనాలు రూపొందించాలని, అంచనా వ్యయం కంటే తక్కువ మొత్తంతో ప్రతిపాదనలు



పంపించి తరువాత అదనపు నిధుల కోసం ఇబ్బందులు సృష్టించవద్దని సూచించారు. ఇరిగేషన్ శాఖలో ఈ తరహా సమస్యలు తలెత్తుతున్నాయని, భూసేకరణ వంటి పనులకు సంబంధించి భూమి విస్తీర్ణం, ప్రస్తుత మార్కెట్ విలువ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన అంచనాలు రూపొందించాలని తెలిపారు. బడ్జెట్‌లో అవసరమైన ప్రొవిజన్ ఉన్నప్పుడే సంబంధిత పనులకు టోకెన్ జనరేట్ చేసి తదుపరి ప్రక్రియ చేపట్టడం సాధ్యమవుతుందని, కాబట్టి ఏ అంశం కూడా ప్రతిపాదనలలో మిస్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పనులు పూర్తయ్యాక బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదని, అవసరమైన అంశం మిస్ అయిందని తెలియజేస్తే సంబంధిత శాఖల నోడల్ అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి గతంలో వచ్చిన విద్యుత్ ఛార్జీలను ప్రాతిపదికగా తీసుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తగిన అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అదనంగా చేర్చవలసిన అంశాలపై సంబంధిత అధికారులు తమ పేరుతో మెమోరాండం సమర్పించి, అవసరమైన ప్రతిపాదనలను జత చేయవచ్చని తెలిపారు. చెన్నూర్ గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్షిస్తూ, ఇప్పటికే ఎడమవైపు ఘాట్‌కు మంజూరైన పనులు, మరమ్మతులు, ఇతర సదుపాయాలను పరిశీలించి, కుడివైపు ఘాట్‌కు సంబంధించిన అవసరాలను సమగ్రంగా అంచనా వేయాలని సూచించారు. గతంలో ఆమోదించిన అంచనాలలో పొందుపరిచిన పనులు, మిగిలిన పనుల వివరాలను స్పష్టంగా పరిశీలించాలని తెలిపారు. ఇరిగేషన్ శాఖలో మంచిర్యాల, చెన్నూర్ డివిజన్లకు సంబంధించిన అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని, జిల్లా స్థాయి ఇరిగేషన్ అధికారి 2 డివిజన్ల అధికారులతో సంప్రదించి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ముఖ్యమైన పనుల సమీక్షలకు సంబంధిత శాఖల బాధ్యతాయుతమైన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఘాట్ల భద్రత, పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇప్పటికే ఉన్న నిర్మాణాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు, పటిష్టీకరణ పనులను గుర్తించాలని సూచించారు. పుష్కరాలు ప్రారంభమయ్యే సమయానికి ఘాట్లు సురక్షితంగా, వినియోగానికి అనువుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని పనులు, అవసరాలు, అదనపు ప్రతిపాదనలను మరోసారి పరిశీలించి అవసరమైన సమర్థనతో కూడిన వివరాలను వెంటనే సమర్పించాలని, సంబంధిత పనులన్నింటిపై సమగ్ర సమీక్ష నిర్వహించి ఈ నెల 14వ తేదీలోగా ప్రతిపాదనల ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

అనంతరం మంచిర్యాల పట్టణంలో బాలాజీ ట్రేడర్స్, రవీందర్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ రఫతుల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.



26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. పచ్చి బియ్యం బ్యాగ్ ను 1 వేయి 352 రూపాయలు, బి.పి.టి. స్టీమ్ బియ్యం 1 వేయి 560 రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ రకం బియ్యం బస్తా 1 వేయి 898 రూపాయలు, జైశ్రీరామ్ బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన

విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయుడు

తాండూరు, (సత్యదీపిక ఉదయం)

ఎంబీబీఎస్ లో సీటు సాధించిన తాండూరు మండల ఎంపీపీఎస్ నర్సాపూర్ పూర్వ విద్యార్థిని శిరిషను ఆమె ప్రాథమిక విద్యాభ్యాసం నాటి గురువు దుర్గం శివనంద్ శాలువతో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాదనీ శిరీష మరోసారి నిరూపించిందని



అన్నారు. తన వద్ద చదువుకున్న విద్యార్థిని వైద్య విద్యలో ప్రవేశం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రూ. 5000 నగదు ప్రోత్సాహంగా అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని శిరిష మాట్లాడుతూ, తన ప్రాథమిక విద్యాభ్యాసంలో గురువు చేసిన సూచనలు, అందించిన ప్రోత్సాహమే తన విజయానికి పునాది అని గుర్తుచేసుకుంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను

త్వరితగతిన పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి....

రీ-సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి,





షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్దీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకొని, ప్రజలకు సంబంధించిన సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని తెలిపారు.

లక్షెట్టిపేట మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ట్రేడర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్ లతో కలిసి ప్రారంభించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్‌లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని,తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు.26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. పచ్చి బియ్యం బ్యాగ్ ను 1 వేయి 352 రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ రకం బియ్యం బస్తా 1 వేయి 898 రూపాయలు, జె.ఎస్.ఆర్. స్టీమ్ బియ్యం 1 వేయి 924 రూపాయలు, పాత బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, ధాన్యం మిల్లింగ్ కార్యకలాపాలకు రైస్ మిల్లులు కీలకంగా నిలుస్తాయని, రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేయడం, ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం సేకరణ, కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్రియలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. మిల్లింగ్ ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, సంబంధిత శాఖల మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యకలాపాలు కొనసాగించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, భోజన శాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనులను నిర్దీత ప్రమాణాలతో, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం అందించాలని, భోజనం నాణ్యత, వంటశాల పరిసరాలు, పరిశుభ్రత తదితర అంశాలను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. విద్యార్థినులకు నిర్దీత మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని, ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టాలి - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల, నవంబర్ 10, సత్యదీపిక ఉదయం :

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సమర్థవంతంగా



చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం సారంగపల్లి, ఆదిలపేట, పొన్నారం గ్రామపంచాయతీల పరిధిలో వి బి జి రామ్ జి పథకం క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. సారంగపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మురుగు కాలువలు, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్ పిట్, సి.సి. వర్క్‌సైట్ పనులు, ఆదిల్ పేట గ్రామపంచాయతీలోని పి.టి. వర్క్‌సైట్‌ను పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలైన ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాల నిర్వహణ తనిఖీ చేశారు. అర్హులైన ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని అవగాహన కల్పించారు. 3 గ్రామపంచాయతీల పరిధిలో పథకంలో భాగంగా చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ రీఛార్జ్ స్ట్రక్చర్లు, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామాలలోని వి.ఓ. భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నీటి సమస్యల నివారణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. రానున్న రోజులలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, కరువు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. గ్రామాలలో నీటి వనరుల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఎ.ఈ.లు., ఉపాధి హామీ ఎ పి ఓ, ఈ.సి., టి.ఎ., పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల పనితీరుతోనే రాష్ట్ర ప్రతిష్ఠ!

- నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి.. ప్రొబేషనరీ డీఎస్పీలకు సీఎం రేవంత్ రెడ్డి ఉద్బోధ

మొదటి పేజీ తరువాయి...

పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో నేరుగా మమేకమై పనిచేసే పోలీసుల పనితీరే ప్రభుత్వానికి గీటురాయిగా మారుతుందని చెప్పారు. మారుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా పోలీసులు ఆధునిక సాంకేతిక



పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్, ఫుడ్ సేఫ్టీ వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని తెలిపారు. డ్రగ్స్ వ్యవహారాల్లో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని, ఇందుకోసమే ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. అవసరమైతే డీఎస్పీలకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో అత్యంత సంక్లిష్ట పరిస్థితుల్లోనూ గ్రూప్-1 నియామకాలను పారదర్శకంగా పూర్తి చేశామని సీఎం తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ఒకేసారి 562 పోస్టులతో గ్రూప్-1 నియామకాలు చేపట్టామని, అందులో 119 మంది డీఎస్పీలుగా ఎంపికయ్యారని వెల్లడించారు. యువత ఆకాంక్షలకు



అనుగుణంగా నియామకాలు పూర్తి చేసి ప్రతిభావంతులకు అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ట్రెయినీ డీఎస్పీలకు సీఎం జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ



ఆనంద్, ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ వైస్ చైర్మన్, డైరెక్టర్ జనరల్ శాంతికుమారి, హోంశాఖ కార్యదర్శి శిఖా గోయల్, రాష్ట్ర భద్రతా సలహాదారు బి. శివధర్ రెడ్డి, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు న్యూరో పరీక్షల కోసం 102 లేదా 108 వాహనాలు ఏర్పాటు చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఏఎండబ్ల్యూఎస్ వినతి

ఆసిఫాబాద్, నవంబర్ 10,సత్యదీపిక ఉదయం :

వికలాంగులకు న్యూరో సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకునేందుకు రాకపోకల సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆడ వెంకటేష్,ఏఎండబ్ల్యూఎస్ తలసేమియా జిల్లా కోఆర్డినేటర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రైసిడం నాగేంద్రకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 6వ తేదీన జైనూర్ మండల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎముకలకు సంబంధించిన సదరం క్యాంపు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్యాంపులో సుమారు 65 మందికి సరైన ధ్రువపత్రాలు లేకపోవడంతో వైద్యులు న్యూరో పరీక్షలు చేయించుకోవాలని సూచించినట్లు వివరించారు. అయితే, వీరిలో చాలామంది వికలాంగులు కావడంతో న్యూరో పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి రావడం ఎంతో ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి, సంబంధిత వికలాంగులకు న్యూరో పరీక్షల నిమిత్తం వెళ్లేందుకు, తిరిగి రావడానికి 102 లేదా 108 వాహనాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కోరారు. వికలాంగులకు ప్రయాణ ఇబ్బందులు తొలగించి, అవసరమైన వైద్య పరీక్షలు సులభంగా చేయించుకునేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సహకరించాలని ఆడ వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.



అభివృద్ధి బాటలో నగరం.. కొత్త రహదారులకు శ్రీకారం!



- నూతన రహదారుల నిర్మాణంతో మెరుగైన రవాణా సౌకర్యాలు
- ప్రజలకు ఇబ్బందులు లేని ప్రయాణమే లక్ష్యం.. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

మంచిర్యాల నగరంలో నూతన రహదారులు నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు. మంచిర్యాల నగరంలోని రాళ్లపేట మధ్యగల రాళ్లవాగుపై 23 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే మేయర్ దర్ని మధుకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల నగరంలో సుమారు 225 కోట్లతో బ్రిడ్జి ,నూతన రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని ఆయన అన్నారు. లక్ష్మి నగర్ నుండి రంగంపేట, క్వారీ రోడ్డు నుండి అండాలమ్మ కాలనీ వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం అక్కడి నుండి పాత మంచిర్యాల వరకు 6 లైన్ ల రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో రోడ్డు ప్రమాదాలను నివారిస్తున్నామని అన్నారు. సంవత్సరంలోపు ఈ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సౌకర్యార్థమే పనిచేస్తుందని ఇందులో భాగంగానే మంచిర్యాల పట్టణంలో సుందరీ కారణమైన రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రోడ్లు ఉభవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల నగర మేయర్ దర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్ ,మంచిర్యాల జిల్లా ఐఎన్‌టియూసీ.అధ్యక్షులు పుదారి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆర్‌డబి, మున్సిపల్ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, రంగపేట ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్

- ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీలక పారిశ్రామిక సంస్థలకు పటిష్ట భద్రత కల్పించడంపై ప్రత్యేక నిఘా ఉంచాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

గోదావరిఖని,సత్యదీపిక ఉదయం :

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం తనిఖీ చేశారు. ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఎన్‌టీపీసీ ఎస్ఐ వెంకట్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్, స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ కేంద్రం సిబ్బందితో మాట్లాడి రికార్డులను





పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సిబ్బంది బ్యారక్‌ను పరిశుభ్రంగా ఉంచాలని,అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత, శాఖాపరమైన అంశాలతో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌టీపీసీ పెద్ద ప్లాంట్ ఉన్నందున ఇది అత్యంత సున్నితమైన, ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని కమిషనర్ పేర్కొన్నారు. ఇక్కడ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలు, ఉద్యోగులు, ఇతరులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని సూచించారు. భద్రత విషయంలో ఎలాంటి చిన్న విషయాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యమైన అంశాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ కేటాయించిన విధుల్లో మెరుగైన పనితీరు,క్రమశిక్షణ కనబరచాలని సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ఉన్నతాధికారులను సంప్రదించ వచ్చనే నమ్మకాన్ని కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న ప్రధాన నేరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు,నేర నియంత్రణ చర్యలు, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ తదితర అంశాలపై స్టేషన్ ఎస్ఐను అడిగి కమిషనర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని అన్ని విభాగాల పనితీరును సమీక్షించినట్లు తెలిపారు. రిసెప్షన్ కేంద్రం పనితీరు, పెట్రోల్ వాహనాల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, వివిధ విభాగాల పనితీరు,ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలు తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించినట్లు పేర్కొన్నారు. ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ వంటి కీలక పారిశ్రామిక సంస్థలు, వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన ఇన్‌స్టాలేషన్లు ఉన్నందున వాటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సీపీ అధికారులకు సూచించారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక రాత్రి గస్తీ, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రధాన రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన సైన్‌బోర్డులు,రోడ్డు ఇంజనీరింగ్ మార్పులను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పనితీరు మెరుగుదలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను కమిషనరేట్ ప్రధాన కార్యాలయం నుంచి అందిస్తామని సీపీ భరోసా ఇచ్చారు. ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీస్ సేవలు అందించేలా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

విద్య, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- జిల్లా కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ , నవంబర్ 10 , సత్యదీపిక ఉదయం :

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం రెబ్బెన మండలంలో పర్యటించిన ఆమె మండల పరిషత్ ప్రాథమిక



పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఇంగ్లీష్, గణితం, సైన్స్ సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు, క్యాష్‌బుక్‌ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటి పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని కార్యదర్శిని ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిపాలనలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జైనూర్‌లోని మస్జిద్ అబూబకర్ మక్తబ్‌లో వార్షిక పరీక్షలు

- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

ఆసిఫాబాద్, నవంబర్ 10 ,సత్యదీపిక ఉదయం :

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లోని గౌరీ రోడ్డులో ఉన్న మస్జిద్ అబూబకర్ (మక్తబ్ అబూబకర్)లో విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మక్తబ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ విద్యా సామర్థ్యాన్ని ప్రదర్శించారు. మస్జిద్ అబూబకర్ ఇమామ్, ఖతీబ్ ఉస్తాద్ మౌలానా షేక్ అస్లాం మిఫ్తాహీ పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ జరిగింది. పరీక్షకులుగా మౌలానా ఇషాక్ ఖాసిమీ, హాఫిజ్ ముసాబ్ కాశిఫీ వ్యవహరించి విద్యార్థుల విద్యా ప్రతిభను పరిశీలించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మౌలానా అబ్దుల్ జబ్బార్ ఇషాతీ విద్యార్థులను అభినందిస్తూ, ధార్మిక విద్యను మరింత ఆసక్తితో అభ్యసించాలని సూచించారు. పిల్లలకు ధార్మిక శిక్షణ అందించడం, ఇస్లామిక్ బోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడం నేటి కాలంలో ఎంతో అవసరమని అన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ధార్మిక విద్య, శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తద్వారా భవిష్యత్ తరాలు జ్ఞానం, సత్ప్రవర్తన, ఇస్లామిక్ విలువలతో ఎదుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా షేక్ దస్తగిర్ ఇషాతీ, మాస్టర్ నజీముద్దీన్, మాస్టర్ ఇక్బాల్, మస్జిద్ కమిటీ బాధ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ల హక్కుల రక్షణపై అవగాహన

- వివక్ష,వేధింపులకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి: ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం,హక్కులు మరియు వారికి కల్పిస్తున్న చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించేందుకు ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ జిల్లా ఇన్‌చార్జ్, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా పరిధిలోని ట్రాన్స్‌జెండర్లకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారి హక్కులు,భద్రత, సంక్షేమం మరియు చట్టపరమైన రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం--2019 ప్రకారం ట్రాన్స్‌జెండర్లపై ఎలాంటి వివక్ష,



వేధింపులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. విద్య, ఉపాధి,నివాసం తదితర రంగాల్లో ట్రాన్స్‌జెండర్ల హక్కులకు చట్టం రక్షణ కల్పిస్తుందని వివరించారు. ఎవరైనా అవమానించినా, వేధింపులకు గురిచేసినా లేదా తమ హక్కులకు భంగం కలిగించినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్నసమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలోని ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా ట్రాన్స్‌జెండర్ల భద్రత, సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వారి హక్కులు మరియు చట్టపరమైన రక్షణపై సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలో ట్రాన్స్‌జెండర్ల పట్ల ఎలాంటి వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ వారిని గౌరవంతో, సమానత్వ భావనతో చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ హైమతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

